WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 60 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 1 మార్చి 2026 | వెల : 2-00

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

- 20 మంది సజీవ దహనం
- మరో 10 మందికి తీవ్ర గాయాలు
- కాకినాడ జిల్లా వేట్లపాలెంలో పెను విషాదం
- పేలుడు ధాటికి చెల్లాచెదురైన శరీర భాగాలు
- 5 కి.మీ. దూరం వరకు వినిపించిన శబ్దాలు
- సంఘటనాస్థలికి హుటాహుటిన సీఎం
- ప్రధాని మోదీ సంతాపం

# భారీ విస్ఫోటనం

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం

2





**కాకినాడ, రాజమహేంద్రవరం, స్వర్ణసాగరం**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో శనివారం పెను విషాదం చోటుచేసుకుంది. ఇక్కడి బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటం జరిగి 20 మంది సజీవ దహనమయ్యారు. తీవ్ర గాయాలపాలైన మరో పది మందిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)కి తరలించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. పేలుళ్ల ధాటికి అందులో పనిచేస్తున్న కార్మికుల శరీర భాగాలు చెల్లాచెదురైపోయాయి. కాళ్లు, చేతులు తెగి సమీపంలో ఉన్న చెట్లపై పడడంతో ఆ ప్రాంతమంతా భీతావహ పరిస్థితి నెలకొంది. చనిపోయిందెవరో గుర్తుపట్టలేనంతగా మృతదేహాలున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. 70 శాతానికిపైగా కాలిన గాయాలతో ఉన్న 9 మందిని జీజీహెచ్‌కు, మరొకరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారందరి పరిస్థితీ విషమంగానే ఉంది. ఘటనా స్థలంలో పనిచేస్తున్న వ్యక్తులు బయటకు రాలేక కళ్లముందే కాలిపోతున్నా వారిని కాపాడే - మిగతా3లో

## పెట్టుబడిదారులు.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు

### రాంబిల్లిలో బ్లూజెట్ హెల్త్‌కేర్ యూనిట్‌కు శంకుస్థాపన

### ఉత్తరాంధ్రను ఎకనమిక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### మంత్రి నారా లోకేశ్ వెల్లడి



**అనకాపల్లి, స్వర్ణసాగరం**

'ఒకసారి మా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న తర్వాత అది మీ ప్రాజెక్టు కాదు.. మా సొంత ప్రాజెక్టుగా భావిస్తాం. పెట్టుబడిదారులను బయట వ్యక్తుల్లా కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా చూస్తాం' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెంలో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్‌కు శనివారం లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఈ పరిశ్రమ ఏర్పాటు ఓ మైలురాయి. ఆధునిక ఫార్మాస్యూటికల్ రంగంలో రాష్ట్రాన్ని మరింత కీలక గమ్యస్థానంగా మారుస్తుంది. బ్లూ జెట్ హెల్త్‌కేర్ సంస్థ రూ.2,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమతో 1750 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయత ఉంది. మన రాష్ట్రం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని పెట్టుబడిదారులు నమ్ముతున్నారు. అదే మన బలం. రాష్ట్రానికి ప్రాజెక్టులు వస్తే.. కాగితాలకే పరిమితం కాకుండా త్వరితగతిన గ్రౌండింగ్ అవుతున్నాయి. బ్లూజెట్ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడం కోసం అతి తక్కువ కాలంలోనే - మిగతా3లో



## రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం

- వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం
- 15 నిమిషాల్లో ఎలా పూర్తయింది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న
- ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది

2



## దేశ ప్రతిష్టను కాంగ్రెస్ దిగజార్చుతోంది

- ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోదీ
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం
- కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు
- "భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది
- యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు

## గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

- త్వరలో 'ఏఐ డాక్టర్' సేవలు
- కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
- దిగ్గజ సంస్థల రాకతో ఉత్తరాంధ్రలో పేదరికం దూరం
- గంజాయి బ్యాచ్, రౌడీలూ.. ఖబడ్దార్!
- రావివలస ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- పేదల ఇళ్లకు వెళ్లి, సామాజిక పింఛన్ల పంపిణీ



**విజయనగరం, స్వర్ణసాగరం**

ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచేందుకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇప్పటికే సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు చేపట్టామని గుర్తుచేశారు. త్వరలో 'ఏఐ డాక్టర్' ద్వారా రోగులకు ప్రాథమిక అంశాల్లో సందేహాలు నివృత్తి చేస్తామని, అవసరమైతే చికిత్స కూడా జరిగేలా చూస్తామన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రావివలస గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడారు. ప్రసంగం ఆయన మాటల్లోనే.. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉపాధి - మిగతా3లో

## పశ్చిమాసియా గగనతలం మూసివేత

2



- అన్ని విమాన సర్వీసులు రద్దు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా రణరంగాన్ని తలపిస్తోంది
- భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసేశాయి
- ఫలితంగా మిడిల్ ఈస్ట్ గుండా వెళ్లే అన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి.

2

# ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా

గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారత్ వేగంగా భాగం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషించబోతుందని మోదీ తెలిపారు. గుజరాత్‌లోని సానంద్‌లో ఏర్పాటు చేసిన మైక్రాన్ టెక్నాలజీ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ప్లాంట్?ను సందర్శించారు. ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల విప్లవంలో భారత్ పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.



### మూడేళ్ల కిందటే కుదిరిన మీాఖ

ఈ ప్లాంట్‌కు సంబంధించిన ఎంవోయూ మూడేళ్ల కిందటే జరిగింది. ఇందులో అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్‌కు చెందిన పనులు జరుగుతాయని మోదీ తెలిపారు. అమెరికాకు చెందిన మైక్రాన్ టెక్నాలజీ రూ. 22 వేల 516 కోట్ల భారీ పెట్టుబడితో ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు వెల్లడించారు. ఈ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కావడం ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. గత శతాబ్దాన్ని చమురు నియంత్రిస్తే ఈ శతాబ్దాన్ని సెమికండక్టర్లు నియంత్రిస్తాయని అభిప్రాయపడ్డారు.

'10, 11 ఏళ్ల క్రితం భారత్‌లో 'డేటా', 'చిప్స్' గురించిన చర్చ కేవలం కొన్ని వర్గాలకే పరిమితమైంది. టెక్నాలజీ గురించి మాట్లాడుకున్నప్పుడు మన చర్చలు ఎక్కువగా ఐటీ సేవల చుట్టూనే తిరిగేవి. కానీ ఈరోజు చూడండి, సాఫ్ట్‌వేర్ రంగానికి పేరుగాంచిన భారత్ ఇప్పుడు 'హార్డ్‌వేర్' రంగంలో కూడా తన ఉనికిని చాటుకుంటూ శక్తిమంతంగా మారుతోంది. ఈరోజు సానంద్‌లో సరికొత్త భవిష్యత్తు ఆవిర్భవించడాన్ని మనం చూస్తున్నాం. మైక్రాన్ సంస్థకు చెందిన ఈ ఏటీఎంపీ ఫెసిలిటీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం అనేది గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేయనుంది. నేడు భారత్ అత్యంత వేగంగా 'గ్లోబల్ సెమీకండక్టర్ వాల్యూ చైన్'లో అంతర్భాగమవుతోంది' అని మోదీ తెలిపారు.

### అప్పుడు చమురు- ఇప్పుడు మైక్రోచిప్?

అలాగే ఒకప్పుడు ప్రపంచాన్ని చమురు నియంత్రించేదని, ఇప్పుడు మైక్రోచిప్?ల కాలం నడుస్తుందని మోదీ అన్నారు. 'ఇది ఏఐ విప్లవ శతాబ్దం. ఈ విప్లవానికి సెమీకండక్టర్ అనేది ఒక వారధిలాగా పని చేస్తుంది. ప్రపంచాన్ని గత శతాబ్దంలో చమురు నియంత్రిస్తే, ఈ శతాబ్దాన్ని సెమీకండక్టర్లు నియంత్రిస్తాయి. ఇది ఆమెరికా- భారత్ మధ్య బలమైన సహకారం, భాగస్వామ్యాన్ని కూడా సూచిస్తుంది. ఇది అత్యంత కీలకమైంది. ముఖ్యంగా ాౢ×, చిప్స్ రంగాలలో ఈ రెండు టెక్నాలజీలకు సరఫరా గొలుసులు భద్రపరచడానికి ప్రపంచం మొత్తం కృషి చేస్తోంది. అలాగే ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కూడా ఈ లక్ష్యం కోసం పనిచేస్తున్నాయి. ఏఐ సమ్మిట్ సందర్భంగా అమెరికా-భారత్ మధ్య పాక్స్ సిలికా చొరవ ఈ దిశలో మరొక అడుగు లాంటిదే. మా ఉమ్మడి ప్రయత్నాలు ప్రపంచ ముఖ్యమైన ఖనిజాల సరఫరా గొలుసును మరింత సురక్షితంగా చేస్తాయి. భారతదేశ సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో ఈ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది' అని మోదీ అన్నారు.

### 2023లో శంకుస్థాపన!

కాగా, 2023 సెప్టెంబర్?లో ఈ ప్లాంట్?నకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్?లో మొదటి ప్రతిపాదనగా ఈ ప్రాజెక్ట్?ను ఆమోదించారు. రూ. 22,500 కోట్లకు పైగా వ్యయంతో దీని నిర్మాణం జరిగింది. ఇది దేశంలో వ్యూహాత్మక సెమీకండక్టర్ పెట్టుబడులను ట్రాక్ చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత దాదాపు 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్పేస్ కలిగి ఉంటుంది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్లీన్‌రూమ్‌లలో ఒకటిగా ఇది మారనుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెమరీ స్టోరేజ్, హై స్పీడ్ పెర్ఫార్మెన్స్ లాంటి సేవలు అందించేందుకు అందుబాటులోకి రానుంది.

# రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం

భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్?లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.



వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. "పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?" అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.

### ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!

మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్- అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.

### ఆధారపడేలా చేయదా?

డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్? ఎక్స్?లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.

అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.

ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.

# దేశ ప్రతిష్టను కాంగ్రెస్ దిగజార్చుతోంది

ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు 'ముస్లిం లీగ్?-మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శిం చ ారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్?లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. "భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్? దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. ఒకప్పుడు కాంగ్రెస్? ఐఎన్?సీ (ఇండియన్ నేషనల్? కాంగ్రెస్?)గా ప్రసిద్ధి చెందింది. కానీ నేడు ఐఎన్?సీ లేదు. అది ఎంఎంసీ (ముస్లింలీగ్?- మావోయిస్టు కాంగ్రెస్?)గా మారింది."



మరోవైపు 'మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు. అదే విధంగా కాంగ్రెస్ కూడా దేశాన్ని కించపరిచేందుకు, అప్రతిష్ఠపాలు చేసేందుకు ఎక్కడికైనా చొరబడుతుంది' అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. 'మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు.

### లీకేజీలకు చెక్?

రాజస్థాన్‌లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు పేపర్ లీకేలు యువత భవిష్యత్తును అంధకారం చేశాయని, ప్రస్తుత బీజేపీ సర్కార్ వాటికి అడ్డుకట్ట వేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు 21వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఆయన, "గతంలో పేపర్ లీకేజీ వార్తలు వినేవాళ్లం. ఇప్పుడు నియామక పత్రాల పంపిణీ చూస్తున్నాం" అన్నారు.

### ఆడబిడ్డల కోసం

ఇక మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, దేశవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్? నివారణ కోసం హెచ్?పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అజ్మీర్?లో ప్రధాని మోదీ ప్రారంభించారు. 14 ఏళ్ల వయస్సున్న బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించే కార్యక్రమం 1.15 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. రాజస్థాన్?లో రూ.16,680 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, నేడు ఆ రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధితో దూసుకుపోతోందని అన్నారు. కాగా, మార్కెట్‌లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్?ను, ప్రభుత్వం నేడు ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు), సబ్-డిస్ట్రిక్ట్, జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు) అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల్లో ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచి 'ఇన్ఫార్మ్డ్ కన్సెంట్' తీసుకున్న తర్వాతే ఈ వ్యాక్సినేషన్? టీకా ఇవ్వనున్నారు.

## హాస్టల్‌లో అసభ్యకర ప్రవర్తన.. విద్యార్థినిని బహిష్కరించిన యూనివర్సిటీ

**భోపాల్:** యూనివర్సిటీలో చదువుతున్న ఒక విద్యార్థిని హాస్టల్‌లో అసభ్యకరంగా, అభ్యంతరకరంగా ప్రవర్తించింది. దీంతో తోటి లేడీ స్టూడెంట్స్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ హాస్టల్ నుంచి ఆ యువతిని బహిష్కరించారు. (బఅఱఅజవతీంఓఎ వఞజూవశ్రీం టవమెుశ్రీవ ర్‌బఎవత్) మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. దేవి అహల్య విశ్వవిద్యాలయంలో ఒక యువతి మొదటి సంవత్సరం చదువుతున్నది. క్యాంపస్‌లోని హాస్టల్‌లో నివసిస్తున్న ఆమె అనుచితంగా ప్రవర్తిస్తున్నది. మగవారితో వీడియో కాల్స్ మాట్లాడుతూ అసభ్యకర చేష్టలు చేస్తున్నది. అలాగే మొబైల్ అప్లికేషన్ ద్వారా తెలియని




బహిష్కరించినట్లు వైస్ ఛాన్సలర్ రాకేష్ సింఘై తెలిపారు.

పురుషులతో స్నేహం చేసి మాట్లాడాలని లేడీ స్టూడెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నది. కాగా, ఆ విద్యార్థినిపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయి. దీంతో దర్యాప్తు కోసం అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ యువతి గదిలో హాస్టల్ వార్డెన్ సోదా చేశారు. అభ్యంతరకరమైన వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆ విద్యార్థిని వల్ల హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులకు తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చని దేవి అహల్య యూనివర్సిటీ యాజమాన్యం భావించింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని వెంటనే హాస్టల్ నుంచి

## పశ్చిమాసియా గగనతలం మూసివేత



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్?పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.

### భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం


ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. "ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం" అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్-ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. దిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం (ూ×139) గాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కూడా వెల్లడించింది.

### విదేశీ సర్వీసులు

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్?లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది. డచ్ విమానయాన సంస్థ కేఎల్ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధ వల్ల వేలమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. కొన్ని విమానయాన సంస్థలు విమాన మార్గాలను మళ్లించడం వల్ల ఇంధన ఖర్చులు పెరగడంతో పాటు, ప్రయాణ సమయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో రానున్న రోజుల్లో మరిన్ని విమాన సంస్థలు సర్వీసులను నిలిపివేసే అవకాశం ఉంది. దీంతో ప్రయాణికుల కష్టాలు మరింత పెరగనున్నాయి

## తుది 'జాబితా' విడుదల.. ఓటర్లలో టెన్షన్!

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)లోని తుది ఓటర్ల జాబితా శనివారం అందుబాటులోకి వచ్చింది.



ఈ జాబితాను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికంటే ముందే నేరుగా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివస్తుండటంతో అన్ని జిల్లాల్లోనూ కోలాహలం నెలకొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజాము నుంచే ఓటర్ల జాబితా హార్డ్ కాపీలను జిల్లా మేజిస్ట్రేట్లు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరవేశారు. అక్కడి నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా ఈ పేర్లను 'పరిశీలన' విభాగంలో ఉంచారు. తాజాగా విడుదలైన తుది జాబితాలో వారిలో ఎంతమంది పేర్లు మనుగడలో ఉన్నాయి? ఇంకెంతమంది పేర్లు తొలగించారనే అంశం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ, ఓటర్లలో నెలకొన్న ఉత్కంఠ కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరుతున్నారు. తమ ఓటు హక్కు సురక్షితంగా ఉందో లేదోనన్న ఆందోళన ఓటర్లలో వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ పరిణామం బెంగాల్ రాజకీయ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. తుది జాబితా వెలువడటంతో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ బూత్‌ల వారీగా డేటాను విశ్లేషించేందుకు పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయికి చేరుకున్నారు. ఓట్ల తొలగింపుపై అప్పుడే ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. స్వల్ప మార్పులు కూడా గెలుపోటములను శాసించే అవకాశం ఉండటంతో, తమ పార్టీ మద్దతుదారులైన ఓట్లర్ల పేర్లను నిర్ధారించుకునే పనిలో పడ్డారు. ఎన్నికల సంఘం మాత్రం పారదర్శకతే తమ ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించింది. అర్హులైన ఓటర్ల పేర్లు ఎవరివైనా జాబితాలో లేకపోయినా లేదా ఏవైనా తప్పులున్నా తక్షణమే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని అధికారులు సూచించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# భారీ విస్ఫోటనం

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితి లేకపోయింది. ఒక్కపక్క ఎగసిపడుతున్న మంటలు, మరోవైపు భారీ పొగతో ఏం జరుగుతుందో, మంటల్లో ఎంతమంది ఉన్నారో అంచనా వేయలేని స్థితి నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను కొంతమేర అదుపులోకి తెచ్చిన తరువాత తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న 10 మందిని గుర్తించి అంబులెన్స్‌ల్లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాణసంచా ముడిసరకు నిల్వలు భారీ ఎత్తున ఉండటంతో మంటలు సుమారు రెండుగంటలకు పైగా మండుతూనే ఉన్నాయి. ఆ ప్రదేశం మొత్తం పొగ కమ్మేయడం, వరుస పేలుళ్లతో అసలు ఏం జరుగుతుందో తెలియనంత గందరగోళం నెలకొంది.

**గాల్లో ఎగిరిపడ్డ శరీర భాగాలు**

పేలుడు ధాటికి అక్కడ పనిచేస్తున్న పలువురి శరీర భాగాలు గాలిలో ఎగిరిపడ్డాయి. ఒక మహిళ పుర్రె భాగం పేలిపోయింది. మరో మృతదేహం పేలిపోయి మాంసం ముద్దగా పక్కనే ఉన్న పొలంలో ఎగిరిపడింది. మరో వ్యక్తి మృతదేహం సుమారు 50 మీటర్ల దూరం ఎగిరి పక్కనే ఉన్న పంట కాలువలో పడిపోయింది. శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. ఘటనా స్థలంలో కాళ్లూ, చేతులూ, ఇతర శరీరభాగాలు విడిపోయి, చెల్లాచెదురుగా పడి ఉండడంతో భీతావహ వాతావరణం నెలకొంది. ఇంతటి దారుణం ఎప్పుడూ చూడలేదని స్థానికులు విలవిల్లాడిపోయారు.

**మృతదేహాల కోసం పొలాల్లో వెతుకులాట**

సుమారు ఎకరన్నర ప్రాంతంలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. షెడ్లలో పని చేసేవారు అక్కడకక్కడే చనిపోయి కాలిపోయి పడి ఉండగా మరికొందరు గాయాలతో ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నంలో పంట పొలాల వెంట పరుగులు తీశారు. కొందరు పొలాల్లోనే కుప్పకూలి మృతి చెందారు. చనిపోయింది ఎవరో తెలియడానికి, వారి మృతదేహాలు ఎక్కడ ఉన్నాయో వెతుక్కోవడానికే సాయంత్రమైంది. పంట పొలాలు, కాలువలు, ఘటనా స్థలంలో ఉన్న మృతదేహాలన్నీ ఒకచోటకు చేర్చారు. 20 మంది మృతి చెందారని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

**పచ్చని పొలాల్లో భారీ పేలుడు**

వేట్లపాలేనికి సమీపంలోని పంట పొలాల మధ్య సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ పేరుతో కొన్నేళ్లుగా బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. స్థానికులు టపాసుల తయారీ పనులు చేస్తుండగా మధ్యాహ్నం 2 గంటల వేళ భారీ పేలుడు చోటుచేసుకుంది. ఆ శబ్దానికి సమీప గ్రామాల్లో ఇళ్లు కంపించాయి. పైకప్పు పెంకులు ఎగిరిపడ్డాయి. ఇళ్లలో సీలింగ్‌లు ఊడిపడ్డాయి. ఐదు కిలోమీటర్ల దూరంలోని సామర్లకోట, పెద్దాపురం ప్రజలకూ శబ్దాలు వినిపించాయంటే పేలుళ్ల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.

**మృతులు వీరే...**


చింతల రమణమ్మ, తుంపాల లోవ, గంపల మంగమ్మ, కడింపల్లి ధనరాజు, గొడత వీర వెంకటరమణ, మందపల్లి చిన్ని


సాకుమళ్ల రాఘవ, నూకళ్ల దేవి, ఏడిద సంపత్‌కుమార్, కడింపల్లి కృపామణి, బిక్కిన కరుణ సుబ్బారావు, మకర రాఘవమ్మ


గంపల నాగరాజు, గండి మంగ, దర్శిపాటి నాని, అడబాల శ్రీనివాసరావు, సాధనాల సత్యవేణి, వల్లూరి రవి


గొడత మహేష్, గొడత నాని

# గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలు పెరుగుతాయి. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. ఉత్తరాంధ్ర తీరంలో అపారంగా ఖనిజ నిక్షేపాలున్నాయి. సంబంధిత పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. పేదరికం దూరమవుతుంది. గత ప్రభుత్వం భూ రికార్డులను మార్చేసింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి, రెవెన్యూ రీసర్వే చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్నాం.

**దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను**

తప్పుచేసిన వారెవరైనా వదిలిపెట్టను. దేవుడికి ద్రోహం చేస్తే అస్సలు క్షమించను. గత ప్రభుత్వంలో రసాయనాలతో నెయ్యి తయారుచేసి తిరుమలలో స్వామివారికి నైవేద్యంగా సమర్పించారంటే.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థం చేసుకోవాలి. వైకాపా ఎమ్మెల్యేలు ప్రజాసమస్యలపై చర్చించడానికి శాసనసభకు రాకుండా.. అడ్డదారుల్లో మాట్లాడుతున్నారు. వారి ఐదేళ్ల పాలనలో రౌడీయిజం పరాకాష్ఠకు చేరింది. నేడు రాష్ట్రంలో రౌడీలకు చోటులేదు. గంజాయి బ్యాచ్.. ఖబడ్దార్!

**బాధితుల్లో మహిళలే ఎక్కువ..**

దేశంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేసేలా ప్రధాని మోదీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2012 నాటి నివేదికల ప్రకారం రాష్ట్రంలో 29 వేల మందికి పైగా క్యాన్సర్ బాధితులుండగా, 2025 నాటికి ఆ సంఖ్య 32 వేలకు మించింది. మహిళలు ఎక్కువగా దీని బారినపడుతున్నారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఇస్తున్నాం. ఒక డోస్‌కు రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. ప్రభుత్వం ఉచితంగానే అందిస్తోంది. ఇప్పటికే 1.72 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశాం. 5.07 లక్షల మందికి నోటి క్యాన్సర్ రావొచ్చని ఫలితాల్లో వెల్లడైంది. 2.58 లక్షల మందికి రొమ్ము, మరో 3.40 లక్షల మందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని తేలింది. రోగులకు చికిత్స, పరిశోధనల కోసం కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. తాజా బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.19,300 కోట్లు కేటాయించాం. పేదలకు రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అందించాలన్నది ప్రణాళిక. బీమా కంపెనీల ద్వారా 2.5 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తాం. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.25 లక్షల వరకు బీమా కల్పిస్తాం. పంటలకు పురుగు మందులు మోతాదుకు మించి వాడొద్దు. అధిక యూరియా వినియోగం క్యాన్సర్‌కు కారణమవుతోంది.

**లబ్ధిదారులతో మాటామంతీ**

రావివలస పంచాయతీ పైలపేటలో పింఛన్ లబ్ధిదారులైన రెండు కుటుంబాలతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. వారి యోగక్షేమాలు, కుటుంబ పరిస్థితులు, ఆదాయ మార్గాలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత వెదురు బుట్టలు అల్లుతూ జీవనోపాధి పొందుతున్న రొంగలి ఎల్లయ్య, నారాయణమ్మ దంపతుల ఇంటికి వెళ్లారు. వీరికి ఐదుగురు సంతానం కాగా, ముగ్గురు ఆడపిల్లల పెళ్లిళ్లు చేశారు. చిన్న కుమారుడు తమ యోగక్షేమాలు చూస్తున్నట్లు వారు సీఎంకు వివరించారు. తమకు సొంత స్థలం లేదని, ఇతరుల జాగాలో పాక వేసుకున్నట్లు చెప్పగా, ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను సీఎం.. కలెక్టర్‌కు అప్పగించారు. అనంతరం పైల రామారావు కుటుంబసభ్యులతో ముచ్చటించారు. వారు తమకున్న కొద్దిపాటి పొలంలో వరి, మొక్కజొన్న సాగు చేస్తున్నట్లు చెప్పగా, పండ్ల తోటలు వేస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది కదా అని సీఎం సూచించారు. వారికి ఉద్యాన పంటల సేద్యంలో తగిన సలహాలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.

**అనాథలైన అక్కాచెల్లెళ్లకు అండ**

రూ.6 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన మార్గదర్శి
మార్గదర్శి, బంగారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు

సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి, పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా పీ-4 రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు ఎంపిక చేసిన బంగారు కుటుంబం, మార్గదర్శితో సీఎం ప్రజావేదికపై ముఖాముఖిగా మాట్లాడారు. చీపురుపల్లి మండలం విజయరాంపురం గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లు హారిక, అఖిల తల్లిదండ్రులు రెండున్నరేళ్ల క్రితం చనిపోయారు. తాతయ్య, నానమ్మ సంరక్షణలో వారిద్దరూ బీఎస్సీ చదువుతున్నారు. వీరికి ఉద్యోగం లభించే వరకు మార్గదర్శిగా ఉండేందుకు గరివిడి మండలం కొండదాడి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పచ్చమట్ల సాయిరాజు ముందుకొచ్చారు. ఇద్దరు బాలికల పేరిట చెరో రూ.3 లక్షలు చొప్పున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నట్లు ప్రకటించారు. సాయిరాజును వేదికపై సీఎం అభినందించారు. బాలికలిద్దరితో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు.

## పెట్టుబడిదారులు.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు

-మొదటిపేజీ తరువాయి

రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో 102 ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ త్వరితగతిన అందించాం' అని లోకేశ్ తెలిపారు.

**పెట్టుబడుల ప్రధాన గమ్యస్థానంగా ఉత్తరాంధ్ర**

'ఉత్తరాంధ్రను ఎకనమిక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్, టీసీఎస్, కాగ్నిజెంట్ ఐటీ పెట్టుబడులతో ఉత్తరాంధ్ర పెట్టుబడుల ప్రధాన గమ్యస్థానంగా మారుతోంది. విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ఫార్మాస్యూటికల్స్, మెడికల్ ఉపకరణాలు, పెట్రోకెమికల్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతాన్ని ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. విశాఖ పోర్టు ద్వారా కనెక్టివిటీ, విస్తారమైన భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన మానవవనరులు ఉత్తరాంధ్ర ప్రాంతానికి బలం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేశ్, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బ్లూజెట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అక్షయ్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా తదితరులు పాల్గొన్నారు.




# పేట ఆర్డిఓ కార్యాలయంలో అవినీతి వేట

### అవినీతికి పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్ హేమంత్క, సీనియర్ అసిస్టెంట్ సిరాజ్



స్వర్ణసాగరం, సూళ్లూరుపేట ఫిబ్రవరి 28 :
పేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అనుహింగా కూటమి ప్రభుత్వం అవినీతి అధికారులపై గురిపెట్టిందని చెప్పుకోక తప్పదు. మొన్న సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారిని కిరణ్ మై పై హైకోర్టు ఉత్తర్వులతో వేటు.నూతన ఇన్చార్జి ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రెండవ రోజు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ దాడులతో పేట ఆర్డిఓ కార్యాలయంలో అవినీతికి పాల్పడే అధికారుల్లో ప్రకంపనులు మొదలయ్యాయి.రైతు హరినాథ్ ఇచ్చిన ఫిర్యాదుతో శని వారం ఏసీబీ సింహ గర్జనతో రంగప్రవేశంతో మెరుపు దాడులు చేసిన అడిషనల్ ఎస్పీ విమల కుమారి బృందంతో, ఆర్డీవో కార్యాలయంలోని ఉద్యోగుల్లో ఆందోళన రేకెత్తించింది. కొత్త ఇన్చార్జి ఆర్డిఓగా దామోదర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన రెండో రోజు ఏసీబీ దాడులు జరగడంతో కార్యాలయంలోని ఉద్యోగులో అలజడి మొదలైంది. వివరాల మేరకు వరదయ్యపాలెం మండలం సంతవేలూరు గ్రామానికి చెందిన రైతు హరినాథ్ కు 99 సెంట్లు తమ పూర్వీకుల భూమి కావడంతో అందులో 66 సెంట్ల స్థలం అసైన్మెంట్ రికార్డ్ అయినా భూమిని అమ్మేందుకు అర్జీ పెట్టగా సదరు రైతు హరినాదుకు 40వేలు నగదు చెల్లించాలని జూనియర్ అసిస్టెంట్లు హేమంత్ సీనియర్ అసిస్టెంట్లు సిరాజ్‌లు డిమాండ్ చేస్తూ ఒత్తిడి చేసినట్లు సదరు రైతు హరినాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారని ఏసీబీ అధికారులు తెలిపారు.నగదు చెల్లించేందుకు స్తోమత లేని కారణంగా 40వేలు నగదు ఇచ్చేం దుకు నిరాకరిస్తూ రైతు హరినాథ్ ఏసీబీ అధికారుల చెంతకు చేరి తన గోడును వెళ్ళబెట్టుకోగా,అవినీతికి పాల్పడే అక్రమార్కుల భరతం పట్టేందుకు సిద్ధమైంది ఏసీబీ ఏఎస్పి విమలా కుమారి బృందం .శనివారం ఏసీబీ ఏఎస్పీ విమల కామారి బృందం రైతు హరినాథ్ 40 వేలు చెల్లించేందుకు రంగం సిద్ధం చేసింది ఏసీబీ.పథకం ప్రకారంగా వలవేసిన ఏసీబీ ఏఎస్పి విమల కుమారి బృందం వలకు ముందుగా ప్రైవేటు వ్యక్తి అయినా బైక్ మెకానిక్ జూనియర్ అసిస్టెంట్ హేమంత్ మరియు సీనియర్ అసిస్టెంట్ సిరాజ్ ను సంప్రదించగా ప్రైవేట్ వ్యక్తి అయినా బైక్ మెకానిక్ వెంకటసుబ్బయ్యకు సదరు నగదును అందించాలని తెలిపారు.అనంతరం బైక్ మెకానిక్ వెంకటసుబ్బయ్య 40 వేలు రూపాయిలు తీసుకుంటుండగా ఎ.ఎస్పీ విమల కుమారి బృందం సదరు ప్రైవేట్ వ్యక్తి అయినా బైక్ మెకానిక్ ను అదుపులోకి తీసుకొని విచారించగా అతను అంగీకరిస్తూ వివరాలను వెల్లడించాడు.జూనియర్ అసిస్టెంట్ హేమంత్, సీనియర్ అసిస్టెంట్ శిరాజ్‌ను ఏసీబీ అధికారులు పట్టుకుని. ఆర్డీవో కార్యాలయంలోని పలు కీలక రికార్డులను, స్వాధీనం చేసుకుని దాడులు కొనసాగించారు. అడిషనల్ ఎస్పీ విమల కుమారి మాట్లాడుతూ అర్జీదారుడు రైతు హరినాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ వద్ద ఉన్న ప్రాథమిక సమాచారంను పాత్రికేయులకు వెల్లడించారు. దాడులు విచారణ కొనసాగుతున్నా యని పలు కోణాల్లో విచారణ పూర్తయినా అనంతరం ముద్దాయిలపై కేసు నమోదు చేసి అదుప ులోకి తీసుకొని ఏసిబి న్యాయస్థానం ఎదుట హాజరుపరచి రిమాండ్కు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఆమె వెంట అనంతపూర్ ఇంచార్జ్ డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున్, విద్యాసాగర్, వెంకటరమణ, నరసింహారావు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం

రాజమహేంద్రవరం



కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణసంచా ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల పరిహారం ఇవ్వనుందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శనివారం రాత్రి పరామర్శించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'జరిగిన ఘటన చాలా దురదృష్టకరం. బాధితులంతా బడుగు బలహీనవర్గాలకు చెందినవారే. అందులో 12 మంది ఎస్సీలు, 8 మంది మహిళలు ఉన్నారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకుంటున్నాం. ఇటీవల ఒక ఘటన జరిగింది. దానిపై విచారణ చేసి చర్యలు తీసుకోమని ఆదేశించాం. అయినప్పటికీ మళ్లీ మరోసారి ఇటువంటివి చోటుచేసుకోవడం విచారకరం. గాయపడ్డవారికి మెరుగైన చికిత్సకు అన్ని చర్యలు తీసుకొంటున్నాం. ఇందులో ఓ భార్యా భర్త కూడా చనిపోయారు. చనిపోయినవారి పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చదివిస్తాం' అని హామీ ఇచ్చారు.

**నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు**

'బాణసంచా తయారీలో వాడే సామగ్రి చాలా ప్రమాదకరమైనది. ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణం. సాంకేతికంగానూ దీనిపై విచారణ జరగాలి. ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ ఆర్డీవో, డీఎస్పీ, జిల్లా కార్మికశాఖ అధికారి, అగ్నిమాపకశాఖ అధికారిని సస్పెండ్ చేస్తున్నాం. సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తాం. మిగిలిన బాధ్యులపైనా చర్యలు ఉంటాయి. సంబంధిత యజమాని ఎక్కడ ఉన్నా పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకొంటాం. అవసరమైతే ఆయన ఆస్తులు జప్తు చేసి, బాధితులకు అందజేస్తాం. బాధితుల్లో చాలామంది తమకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇక్కడే పని చేస్తున్నామని తెలిపారు. రోజుకు రూ.700 వస్తుందని, అదే ఉపాధి పనిలో రూ.300 మాత్రమే వస్తుందని చెబుతున్నారు. 'నరేగాలో 125 రోజులు పని కల్పిస్తున్నాం. ఈ ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ చేయిస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, కందుల దుర్గేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు సానా సతీష్, ఉదయశ్రీనివాస్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

**ప్రొటోకాల్ పక్కనపెట్టి..**

వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటన సమాచారం తెలిసిన వెంటనే.. విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రత్యేక దళాల భద్రత మధ్య బుల్లెట్‌ప్రూఫ్ వాహనంలో పర్యటనలు సాగించే సీఎం సామర్లకోట చేరుకున్న వెంటనే అందుబాటులో ఉన్న కలెక్టర్ వాహనంలో మామూలు భద్రత మధ్య మట్టిరోడ్డుపై ఘటనా స్థలానికి వెళ్లారు. పేలుడు జరిగిన ప్రాంతంలో అప్పటికే చీకటిపడినా, అక్కడక్కడా ఉన్న విద్యుద్దీపాల వెలుగులో బురదలోనూ నడుచుకుంటూ వెళ్లి తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ షాన్‌మోహన్, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ బిందుమాధవ్ తదితరులతో మాట్లాడి ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం కాకికాడ జీజీహెచ్‌కు వెళ్లారు. వ్యవసాయ పనులు సరిగా లేకపోవడంతో బాణసంచా తయారీకి కూలీలుగా వెళ్తున్నామని, తమకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని బాధిత కుటుంబాలవారు సీఎంను కోరారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15908



# కోటలోని ఏవికేఆర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

కోట మండలం కోటలోని ఏవి కేఆర్ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు అర్పించారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రయోగాలను ఉపాధ్యాయులు సందర్శించి విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన ప్రదర్శనలు వాటి పని విధానాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే






విధంగా విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు.విద్యార్థిని విద్యార్థుల్లో సృజనాత్మక,తార్కిక మేధస్సును పెంపొందించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు.ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ , రామన్ ఎఫెక్ట్ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని తీసుకువచ్చిన సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపాలెం హెడ్ మాస్టర్ గిరిధర్ బాబు,కోట ఏవికేఆర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 2026 వ సంవత్సరంలో అర్హులందరికీ కొత్త పింఛన్లు ఇవ్వనున్న ప్రభుత్వం

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

ఈ 2026 వ సంవత్సరంలో అర్హులయిన వారందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయడం ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించినదని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు తూపిలి రాధాక్రిష్ణారెడ్డి తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత ప్రారంభించబడిన పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒకటవ తేదీన సచివాలయ సిబ్బందితో కలసి సామాజిక పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో మార్చి 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగా సచి వాలయ సిబ్బంది కందికట్టు సురేంద్ర,రాయపు వసుధతో కలసి పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా తూపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 60 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారికి వృద్ధాప్య పింఛన్ల మంజూరుకు భర్త చనిపోయిన వితంతువులకు, వితంతు పింఛన్ల మంజూరుకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్ల మంజూరుకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి, అర్హులైన వారి నుండి పింఛన్ల కొరకు దరఖాస్తులు స్వీకరించడానికి కృషి చేస్తున్నామని,ఈ ఏడాది కొత్త పింఛన్ల మంజూరు చేయడం ప్రారంభిస్తామని అసెంబ్లీలో ప్రభుత్వం తరపున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారని ఆ మేరకు ప్రభుత్వం ప్రయత్నం





చేస్తున్నదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా వితంతు,వృద్ధాప్య పింఛన్ సొమ్మును 3000 నుండి 4000 కి,వికలాంగ పింఛన్ మొత్తాన్ని 3000 నుంచి 6000 కి పూర్తిగా మంచానికే పరిమితమై కదలలేని వారి పింఛను సొమ్మును 3000 నుండి 15000 పెంచి ప్రతినెలా ఒకటవ తేదీన కానీ అంతకు ముందు రోజు కానీ సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం పంపిణీ చేయిస్తున్నదన్నారు. పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే భార్యకు ప్రక్క నెలలోనే వితంతు పింఛను మంజూరు చేస్తూ,మూడు నెలల పింఛను సొమ్ము ఒకేసారి తీసుకునే వెసులుబాటును తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కల్పించినదని చెప్పారు.పింఛను తీసుకుంటూ గత వైకాపా ప్రభుత్వ పాలనా కాలంలో చనిపోయిన భర్తల స్థానంలో వితంతు పింఛను మంజూరు కాని దాదాపు మూడు లక్షల మంది వితంతువులకు కూటమి ప్రభుత్వం వితంతు పింఛను మంజూరు చేసి సకాలంలో పంపిణీ చేస్తోందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో ను కూడా ఇవ్వనంతగా 4000, 6000,10000,15000 వంతున పింఛను సొమ్మును 65 లక్షల మంది లబ్ధిదారులకు సకాలంలో సమర్థంగా అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలందరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని రాధాక్రిష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కృష్ణపట్నంలో సైన్స్ ఎక్స్‌పో--2026 ఘన విజయం

ముత్తుకూరు.. స్వర్ణసాగరం

సైన్స్‌ను సులభంగా నేర్చుకోవాలంటే ప్రయోగాలు చేయాలి" అన్న ప్రముఖ విద్యావేత్త దౌలత్ సింగ్ కోటారి మాటలు అక్షర సత్యమని నిరూపిస్తూ, స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణపట్నం నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని "సైన్స్ ఎక్స్‌పో--2026" పేరిట ప్రత్యేక సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ రూపొందించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టులు ఆహ్వానితులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్, వర్షపు నీటిని గుర్తించే రెయిన్ వాటర్ డిటెక్టింగ్ అలారం, ఆధునిక సాంకేతికతకు నిదర్శనమైన వైర్లెస్ పవర్ ట్రాన్స్‌మిషన్, అగ్ని ప్రమాదాలను ముందుగానే హెచ్చరించే ఫైర్ డిటెక్టింగ్ అలారం, శరీర అవయవాలను స్పష్టంగా వివరించే కప్ప డిసెక్షన్, చేతితో చక్రం తిప్పడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే క్రాంక్ జనరేటర్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ






కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదానీ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ హాజరై, విజేత విద్యార్థులకు సైన్స్ మెడల్స్‌తో పాటు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఆవిష్కరణలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేసే పునాదులని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ మేడం మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించి, వారిని జూనియర్ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించడంతో సైన్స్ ఎక్స్‌పో ఉత్సవ వాతావరణంలో ముగిసింది.

## మత్స్య కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### నారాయణ వైద్య బృందం చే నేత్ర, ఆరోగ్య పరీక్షలు






ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

గ్రామీణ ప్రాంతాల్లో కంటి శుభ్రత, సాధారణ కంటి సమస్యల నివారణపై అవగాహన కల్పించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని డాక్టర్ కే ధనపాల్ పేర్కొన్నారు. బ్రహ్మదేవి గ్రామంలో నెల్లూరు నారాయణ ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు డాక్టర్ శివప్రియ, డాక్టర్ వాసవి, డాక్టర్ జి. త్రిశూల్ నారాయణ్, ఎస్మిన్, శ్రీనివాసులు తదితరులు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు మరియు రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు మందగించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయడమే కాకుండా, శుక్లాలు మరియు ఇతర తీవ్ర సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దేవికృప ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా రక్తహీనత, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని, సరైన ఆహారపు అలవాట్లు మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆమె సూచించారు.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. త్రివేణి గారి ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం:

ఏర్పేడు, స్వర్ణసాగరం ఫిబ్రవరి 28:



మండల కేంద్రమైన ఏర్పేడు శివ పబ్లిక్ స్కూల్లో శనివారం నాడు డాక్టర్ సివి రామన్ జన్మదిన సందర్భంగా సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శివ పబ్లిక్ కరస్పాండెంట్ నల్లపాల్యం శివయ్య అధ్యక్షతన డైరెక్టర్ ఎన్ ప్రసన్న ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన ఘనతను కీర్తించారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణల ద్వారా మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ కే.గురుచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ





ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సహాయ కార్యదర్శి యమాల మధు విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యమాల మధు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాలకే వైద్యం పరిమితమవుతోందని, అవసరం లేని పరీక్షలు, చికిత్సలతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. బోగస్, సబ్‌స్టిట్యూట్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, జనరిక్ మందులు అందుబాటులో లేవని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను విస్తరించి, నిపుణ వైద్యులు, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీపై చర్యలు తీసుకోకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ కార్యదర్శి తుంగ ఏడుకొండలు, ముత్తుకూరు మండల కార్యదర్శి ముజీబ్‌తో పాటు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## ఉత్సాహంగా సైన్స్ దినోత్సవ వేడుకలు :



కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచర్లవారి పల్లి నందు జాతీయ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు సి. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్స్ ఉపాధ్యాయులను,సహచర విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవ శాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు గురు ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సి వి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి తెలియజేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని భవిష్యత్ లో శాస్త్రవేత్తలు గా వెదగాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. అలాగే ఈ రోజు ప్రపంచ టైలర్స్ దినోత్సవం ను కూడా పురస్కరించుకొని కుట్టు యంత్రం ను కనుగొన్న విలియం ఎలియాస్ హోహే మరియు సి. వి. రామన్ లకు ఘనంగా నివాళి అర్పించారు.

## బి ఆర్ ఆక్స్ఫర్డ్ లో జాతీయ సైన్స్ దినోత్సవం




కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

కనిగిరి బి ఆర్ ఆక్స్ఫర్డ్ స్కూల్లో శనివారం జాతీయ సైన్సు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్య సంస్థల చైర్మన్ ఉన్నశ్రీ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొని చిన్నారులు తయారుచేసిన సైన్సు ప్రాజెక్టులను తిలకరించారు. అలాగే పాఠశాల డైరెక్టర్ షేక్ షియాస్ మాట్లాడుతూ సైన్స్ రంగంలో ఎవరు చేయలేని సాహసాలను అత్యంత క్షుణ్ణంగా ఛేదించి మన దేశ పతాకాన్ని రెపరెపలాడించారు. వైజ్ఞానికారంగంలో ప్రపంచ దేశాలను తల తన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపించారు. సర్ సివి రామన్ ఎఫెక్ట్స్ కనిపెట్టిన రోజుని దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాము. వైజ్ఞానికారంగంలో తొలి నోబెల్ బహుమతి పొందిన కాంతి పుంజం ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడిగా మారారు. ఈ విజ్ఞానయోధుడు పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసివింపజేసినప్పుడు తన స్వభావాన్ని మార్చుకుంటుంది అని 1928 మార్చి 16న బెంగళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులు చూపించారు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు నరేంద్ర బాల భాస్కరు బండి వెంకటేశ్వర్లు రాంబాబు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "కష్టపడి చదవండి ఉన్నత శిఖరాలకు చేరండి"

### "అమ్మ చారిటబుల్ ట్రస్ట్" సేవలు ప్రశంసనీయం

### ఇందుకూరుపేట ఎస్సై నాగార్జున రెడ్డి

ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28



విద్యార్థులు చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఇందుకూరుపేట ఎస్సై నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముదివర్తిపాలెం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై నాగార్జున రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సునీల్ పాల్గొని విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని కఠోర శ్రమతో ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని తెలిపారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన స్వంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జునను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర చౌదరి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లకు నాంది ముస్తాబు





## విద్యార్థుల కోసం 'ముస్తాబు' కార్యక్రమం పై అవగాహన

కనిగిరి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని కనిగిరి పట్టణ అభివృద్ధి మరియు పరిశుభ్రతను లక్ష్యంగా పెట్టుకొని కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ముస్తాబు" కార్యక్రమంపై కనిగిరి పట్టణం లోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు ప్రతి పౌరుడి బాధ్యత ఏమిటి, చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయడం వంటి అంశాలపై కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వివరించారు. విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి అని, వారు ముందుండి ప్రజలకు సందేశం చేరవేయాలని సూచించారు.ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా తల దువ్వుకోవడం, గోళ్ళు కత్తిరించుకోవడం, శుభ్రమైన దుస్తులు ధరించడం వంటి అలవాట్లు ఎంతో అవసరమని వివరించారు.ప్రతి రోజు తల దువ్వుకోవడం ద్వారా పరిశుభ్రతతో పాటు వ్యక్తిత్వంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.గోళ్ళు సమయానికి కత్తిరించుకోవడం ద్వారా సూక్ష్మక్రిముల వ్యాప్తిని నివారించవచ్చని చెప్పారు.అలాగే ప్రతిరోజూ శుభ్రమైన, ఉతికిన దుస్తులు ధరించడం ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా క్రమశిక్షణను ప్రతిబింబిస్తుందని తెలియజేశారు.ఈ అలవాట్లు విద్యార్థుల ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తాయని, "ముస్తాబు" కార్యక్రమం ద్వారా ఇలాంటి మంచి అలవాట్లను ప్రతీ విద్యార్థి అలవరచుకోని ముస్తాబు స్టార్ లుగా ఉండాలని అవగాహన కలిగించారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సిస్టర్ పౌలిన్ ఉపాధ్యాయులు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# " సమాజం కోసం సైన్స్"







## (science for society

డాక్టర్ వారణాసి దుర్గాప్రసాద్ ( ఔత్సాహిక ఖగోళ శాస్త్ర). బుచ్చిరెడ్డిపాలెం

స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

సమాజంతో సైన్స్ ముడి వడి ఉన్నట్లు ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ వారణాసి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు . శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్లో శనివారంజరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల ప్రయోగాలను అభినందించారు. సైన్స్ శాశ్వతమైనదని టెక్నాలజీ మారుతుందని కావున విద్యార్థులు సైన్స్ మూలాలను తెలుసుకొని సమాజానికి సైన్స్ ఏ విధంగా ఉపయోగపడుతుందో కనిపెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిలోని పండ్లు పూలు ఆకులు చెట్లు వాటి గురించి విద్యార్థులు వాటి శాస్త్రీయ నామాలను తెలుసుకొని ప్రదర్శనగా ఉంచారు. ప్రకృతి మనకు ఆధారమని ప్రకృతిని కాపాడటమే సైన్స్ యొక్క లక్షణం అని. పాఠశాల . కరస్పాండెంట్ వేల నూతల శ్రీధర్ అన్నారు. ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాల తో . అలంకరించి సైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు చేసిన నమూనాలను తిలకించారు.

# నెలాఖరే పెన్షన్ అందించి చరిత్ర సృష్టించిన టీడీపీ నేతలు



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

రాబోవు మార్చి నెల ఒకటో తారీఖు ఆదివారం కావడంతో పేదలకు అందించే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒకరోజు ముందే నిర్వహించారు. శనివారం బజార్ వీధిలో ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందచేశారు. అవ్వ తాతల ముఖంలో కనిపిస్తున్న సంతోషమే మాప్రభుత్వానికి అసలైన విజయం అని తమ ప్రభుత్వ కార్యక్రమాన్ని కొనసాగించారు, అడుగు అడుగున ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అందించిన ఆశీస్సులు మరువలేనివని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ డి. పుష్పనాదన్, మైనార్టీ నాయకులు నవాబ్ యువ నాయకులు విద్యాసాగర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్రోజ్, సీనియర్ నాయకులు ఏలుమలై రెడ్డి, అంబికాపతి తదితరులు పాల్గొన్నారు

# "పేదల సేవలో మన ప్రభుత్వం"

పింఛన్ల పంపిణీ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు "కణతం"





తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

పేదల సేవలో మన ప్రభుత్వం పని చేస్తున్నట్లు తోటపల్లి గూడూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోణతం రఘు బాబు పేర్కొన్నారుశనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, సర్వేపల్లి శాసనసభ్యులు . సోమిరెడ్డి. చంద్రమోహనరెడ్డి ఆదేశానుసారం మండలం లోనిన రుకూరు గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు మరియు మండల పార్టీ అధ్యక్షులు కొణతం. రఘుబాబు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 6గంటల నుండి ఇంటింటికి సచివాలయం సిబ్బంది తో కలసి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ఆరికాటి. వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి. సమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాకం. వెంకయ్య, గ్రామ నాయకుడు కొణతం. శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది చిట్టిబాబు, దీపక్, హరిబాబు, జావెద్, పెంచలయ్య, పద్మిని, వీఆర్వోజనార్ధన్, ఏఎన్ఎంప్రశాంతి మొదలగు వారు పాల్గొన్నారు.

# "టంచన్ గా పింఛన్" ఆనందంలో వృద్ధులు





తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టి.పి.గూడూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక రోజు ముందుగానే నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర, మన్నెం మధుసూదన్ రావు, టిడిపి కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పెన్షన్ అందించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, నాయకులకు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది.

# జడ్పీ హైస్కూల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

ముత్తుకూరు..స్వర్ణ సాగరం



మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. సుమారు 370 మంది విద్యార్థులు 60కు పైగా సైన్స్ నమూనాలను రూపొందించి ఎగ్జిబిషన్‌గా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ ఉన్నతాధికారులు మధుసూదన్, హేమ సుందర్ హాజరై విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ప్రదర్శనలో ముఖ్యంగా పరిశ్రమల కాలుష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి నివారణ చర్యలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరింత పెరిగిందని అధికారులు ప్రశంసించారు.

# ప్రజా సేవలో ఎప్పుడు ముందుండే పార్టీ తెలుగుదేశం పార్టీ



షేక్ జలీల్ అహ్మద్

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

ప్రజాసేవలో ఎప్పుడు ముందుండే ప్రజల పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ నేత జిల్లా పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు.కోట పట్టణం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈసందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తేదీన పింఛను ఉదయం 11 గంటల్లోపు దాదాపు పింఛని ప్రక్రియ పూర్తవుతుంది రూ,4వేలు,రూ,6వేలు,రూ15 వేలు రూ,చొప్పున లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి అందిస్తుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అవ్వా తాతలకు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు,ఇబ్బంది పడకుండా, చంద్రబాబు ఆదేశాలతో నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ల పంపిణీ జరగడం సంతోషదాయకం అన్నారు.మార్చి 1 వ తేదీ ఆదివారం సెలవు కావడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతినెల క్రమం తప్పకుండా పింఛన్ ను సచివాలయం సిబ్బంది అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుమలశెట్టి కోటేశ్వరరావు,ఎ.యం.సి డైరెక్టర్ సిద్ధపరెడ్డి పోలమ్మ,ఎంపీటీసీ దారా సురేష్,శంషుద్దీన్,కిరణ్,మధు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు జూనియర్ లైన్మెన్ గణేష్ దుర్మరణం

వి కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28.



చిత్తూరు జిల్లా వి.కోట పట్టణం సాయి గార్డెన్ వద్ద గల ట్రాన్స్ఫారంలో గత రాత్రి ఫీజులు వేసేందుకు ట్రాన్స్ఫారం పైకి ఎక్కిన జూనియర్ లైన్మెన్ గణేష్.. ప్రమాదవశాత్తు జారిపడి పోవడంతో స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించి డాక్టర్ల చేత చికిత్స అందించడానికి ప్రయత్నించగా పరిశీలించిన డాక్టర్లు అప్పటికే గణేష్ మృతి చెందినట్లు ధృవీకరించినారు. మృతి చెందిన గణేష్ వీకోట గత ఏడు సంవత్సరాలుగా ట్రాన్స్కో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు సహచరులు తెలియజేసినారు. జరిగిన విషయాన్ని వారి బంధువులకు తెలపడంతో మృతదేహాన్ని వారి బంధువులు దహణానికై స్వస్థలానికి తీసుకెళ్లినారు.

# సైన్స్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహించిన రెయిన్బో స్కూల్

జెన్‌నెక్స్ట్ ఇన్నోవేటర్స్ 2026 విజయవంతం



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

ప్రపంచ ప్రఖ్యాత సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో జెన్‌నెక్స్ట్ ఇన్నోవేటర్స్ 2026 సైన్స్ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, గణితం, రోబోటిక్స్ రంగాలలో రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన, సృజనాత్మక, పరిశోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు భారీగా హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ షెహర్ భాను, కరస్పాండెంట్ పి అత్తాఉల్లా ఖాన్ విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రుల ప్రశంసల మధ్య విజయవంతంగా ముగిసింది.

# నందలి దుర్గిపేరి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 'జాతీయ విజ్ఞాన దినోత్సవం' సందడి



ఏర్పేడు, స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

ఏర్పేడు మండలం నందలి దుర్గిపేరి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఫిబ్రవరి 28వ తేదీ శనివారం నాడు మండల విద్యాశాఖ అధికారి ఏ. దయాకర్ సందర్శించారు. 'జాతీయ విజ్ఞాన దినోత్సవం' సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ఆయన పరిశీలించి అభినందించారు.ప్రతి శనివారం నిర్వహించే నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చిత్రలేఖన నైపుణ్యాలను పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు వంట సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనాన్ని రుచికరంగా, శుచిగా అందించాలని ఆదేశించారు.అలాగే విద్యార్థుల పఠన నైపుణ్యాలను కూడా తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా సూచనలు ఇచ్చారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

## -- మత్రిమందలో సందడి చేసిన రిషితా రెడ్డి

ఏర్పేడు,స్వర్ణసాగరం ఫిబ్రవరి 28

ఏర్పేడు మండలం మత్రిమంద పంచాయతీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రిషితా రెడ్డి రాకతో గ్రామంలో కోలాహలం నెలకొంది. పార్టీ శ్రేణులు, గ్రామ స్తులు బ్యాండ్ సెట్ వాయిద్యాలు, టపాకాయలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో ఆహ్వానించారు.ఈ సందర్భంగా రిషితా రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం సెలవు కారణంగా లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ఒకరోజు ముందుగానే శనివారం పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు తమకు అనుకూల సమయంలో రేషన్ పొందే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ప్రభుత్వం బియ్యం, జొన్నలు, చక్కెర అందిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.4.5 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయగా, ఏర్పేడు మండలంలోనే దాదాపు కోటి రూపాయల సాయం అందిందని గుర్తు చేశారు. మల్లాడి డ్రగ్స్ కంపెనీ సహకారంతో మత్రిమంద ఎస్సీ కాలనీకి చెందిన వెంకటేష్‌కు మూడు చక్రాల ఎలక్ట్రిక్ సైకిల్‌ను అందజేశారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను తిలకించి అభినందించారు.మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలంతా నిరంతరం ప్రజాసేవలో ఉన్నారని తెలిపారు. మండలంలో జాతీయ రహదారుల నుంచి పంచాయతీ రోడ్ల వరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# సైన్స్ అండ్ టెక్నాలజీని సమాజ శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించాలి.

## కళాశాల చైర్మన్ డాక్టర్ పి గుణశేఖర్ సూచన...

## శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం..

కోవూరు,స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 28:

భారతదేశానికి సైన్స్‌లో తొలి నోబెల్ బహుమతి అందించిన సర్ సి.వి. రామన్ జ్ఞాపకార్థం, ఫిబ్రవరి 28న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వి గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ కుమార్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ముఖ్య అతిథుల సందేశం**

కార్యక్రమంలో ఎస్‌వి గ్రూప్ చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీని సమాజ శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు.




సాంకేతికత తప్పుడు చేతుల్లోకి వెళ్తే సమాజానికి ముప్పు వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ.. సి.వి. రామన్ చేసిన శాస్త్రీయ ఆవిష్కరణలు, రాబోయే కాలంలో సాంకేతిక పరిణామాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎలా దిశానిర్దేశం చేస్తాయో వివరించారు.

**నిర్వహించిన పోటీలు – విజేతలు**

సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కోసం పలు పోటీలు నిర్వహించారు:పోస్టర్ ప్రెజెంటేషన్‌ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఎస్సే రైటింగ్‌పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలను అందజేశారు.

పాల్గొన్న ప్రముఖులుఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జయలక్ష్మి, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగం క్లస్టర్ హెడ్‌లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ ఫ్యాకల్టీ, అన్ని విభాగాధిపతులు (నూణం), ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఔషధ నియంత్రణ శాఖలో పెరుగుతున్న అవినీతి

## దేశ ప్రజారోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెట్టేస్తున్న మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ డిమాండ్

స్వర్ణ సాగరం డక్కిలి( ఫిబ్రవరి 28)

ప్రజారోగ్యాన్ని ప్రమాదం లోకి నెట్టేస్తున్న మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫార్మా - మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వెంకటగిరి ఎం పి డి ఓ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి నియోజక వర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల నుండి ప్రతి ఆరు నెలలకు రూ.15,000 నుంచి రూ.25,000 వరకు అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, దీనికి కొందరు ట్రేడ్ సంఘాలు--అధికారుల కుమ్మక్కు కారణమని తీవ్రంగా విమర్శించారు. ఔషధ నియంత్రణ శాఖ ఈ దందాపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఒకే ప్రాంగణంలో రిటైల్, హోల్‌సేల్ లైసెన్సులు మంజూరు చేయడం చట్టవిరుద్ధమని, నకిలీ మరియు నాణ్యతలేని మందుల తయారీపై కఠిన తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు .మెడికల్ రంగంలో లంచాల సంస్కృతి సామాన్య ప్రజలను తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా మందుల నాణ్యత తనిఖీలు సక్రమంగా జరగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అవసరం లేని పరీక్షలు రాయించి కమిషన్లు పొందే వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం లాభాల సాధనంగా మారడాన్ని కార్మిక వర్గం సహించబోదని హెచ్చరించారు. ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాపులు నడవడం, రద్దయిన సర్టిఫికెట్లతో లైసెన్సులు పొందడం తీవ్రమైన అవినీతి సంకేతమని అన్నారు. జిల్లాల ట్రేడ్ సంఘాల కార్యాలయాలు అవినీతి అడ్డాలుగా మారాయని, లాగిన్‌ల దుర్వినియోగం ద్వారా లైసెన్సుల అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. క్లినికల్ ఫార్మసిస్టుల నియామకాన్ని ప్రోత్సహిస్తే వైద్య రంగంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.




ఫార్మా--కార్పొరేట్ మాఫియా ప్రజల జేబులను దోచుకుంటోందని, అధిక ధరల బ్రాండెడ్ మందులను బలవంతంగా విక్రయించడం అత్యంత దుర్వినియోగమని విమర్శించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం వాణిజ్య వస్తువుగా మారకుండా కాపాడాలని, ఫార్మా--మెడికల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కల్లూరు జాన్, రూరల్ మండల కార్యదర్శి ఎస్ వి నరసింహులు పట్టణ కార్యదర్శి డక్కిలి శివకుమార్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సాయి మునికృష్ణా రెడ్డి కచేపల్లి అంకయ్య , ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 28

పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాలెం మండలం, కరిడివారిపల్లి గ్రామ పంచాయతీ నందు, తిమ్మోజపల్లి సచివాలయ సిబ్బంది కరిడివారిపల్లె గ్రామ ప్రధాన కార్యదర్శి గుణశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మంజు భార్గవి ఆధ్వర్యంలో ఒక్కరోజు ముందుగానే అనగా మార్చి 1వ తారీఖున ఆదివారం సెలవు కావడంతో ఫిబ్రవరి 28వ తారీఖున(28--02- 2026) పెన్షన్ దారుల గృహములకు వద్దకు వెళ్లి ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ అనేది వృద్ధాప్యంలో ఉన్నవారికి ,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ,ఒంటరి మహిళలకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి, డప్పు కళాకారులకు, ఎంతో ఊరటనిస్తోంది. మన సీఎం చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వము కంటే పెన్షన్ మొత్తాన్ని పెంచి వీరి పాలిట ఆపద్బాంధవుడై నిలిచాడు. ఒక్కరోజు ముందుగానే పెన్షన్ను పంపిణీ చేసే ప్రక్రియ మన రాష్ట్రంలోనే అందుబాటులో ఉన్నది ఇది టిడిపి ప్రభుత్వం (చంద్రబాబు)నకే సాధ్యం అయింది. మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి పద్ధతి అమలులో లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల మొత్తంగా58.808.68 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్ల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం గా తెలుస్తోంది.ఈ పెన్షన్ పంపిణీ గ్రామ టీడీపీ మాజీ సర్పంచ్ ప్రకాష్ ,విలేజ్ ప్రెసిడెంట్ హేమ శేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ కమల్ కుమార్, జనరల్ సెక్రటరీ శంకర్, వి కే.అభి, ఉమాపతి ,సుధాకర్ రెడ్డి బాలయ్య ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి ఎంపి ని కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు అభిరామ్



స్వర్ణ సగరం డక్కిలి( ఫిబ్రవరి 28)

తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తిని వెంకటగిరి నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకట బాబు ( అభిరామ్ ) శనివారం ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో దళితుల సమస్యలు, భూ సమస్యలు పరిష్కారంలో అధికారులు సరిగా వ్యవహరించడం లేదని సమస్య పరిష్కారాల కోసం అధికారులు కాళ్లు చుట్టు తిరిగే పరిస్థితి ఉందని,కొందరి అధికారులు తీరుపై ఎంపీకి ఫిర్యాదు చేసినట్లు అభిరామ్ తెలియజేశారు. స్పందించిన ఎంపీ ప్రజల సమస్యల పరిష్కారంలో రాజకీయాలు, వివక్షత చూపడం సరికాదని కొందరి అధికారులతో ఎంపీ మాట్లాడినట్లు తెలిసింది. ఎంపీ ని కలిసిన వారిలో డక్కిలి మండలం చెందిన డక్కిలి మురళి రెడ్డి,సమతా సైనిక్ దళ్ వెంకటగిరి నియోజకవర్గం అధ్యక్షులు చిట్టెటి.రాజా ఉన్నారు.

# తుంబపాళ్యం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 28

బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబపాళ్యం గ్రామ పంచాయతీ నందు శనివారం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శవంతమైన పరిపాలనలో మార్చి నెల ఒకటో తేదీ ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందుగానే 28 వ తేది ఈరోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని తుంబపాలెం గ్రామంలో అవ్వ, తాతలకు వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులతో కలిసి పర్యవేక్షిస్తూ పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ ఉషశ్రీ, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అభిరామ్, బూత్ ఇన్చార్జి గురుస్వామి యాదవ్, ప్రభుత్వ సిబ్బంది, చందు తదితరులు.

# భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



తవణంపల్లి.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 28

భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తవణంపల్లి మండలం తాసిల్దార్ మాధవరాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని మొత్తం 27 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని ఇప్పటివరకు 11 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని మిగిలిన 16 గ్రామంలో రీ సర్వే ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు గతంలో సక్రమంగా రీ సర్వే పనులు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు గ్రామ రెవెన్యూ సభల ద్వారా వచ్చే వినతులకు పరిష్కారం చూపనున్నట్లు వెల్లడించారు.. పాసు పుస్తకాలలో ఏదైనా తప్పులుగా నమోదు అయి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపా..రీ సర్వే పనులను పూర్తి చేసి రైతులకు పాసు పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారుమార్చి 9 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ గా పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసే అవకాశాలు ఉందన్నారు ఇందుకుగాను సరకల్లు గ్రామాన్ని ఎంపిక చేసినట్టు వెల్లడించారు.

# విశ్వ భారతి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవ వేడుకలు



నాగలాపురం -స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28:

నాగలాపురం పట్టణంలోని విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం పాఠశాల వ్యవస్థాపకులు ఉషారాణి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు హరిహరన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.దామోదరం హాజరై సర్.సీ.వీ.రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ కృత్యాలను తరగతులు వారిగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు ఉషారాణి మాట్లాడుతూ సర్.సీ.వీ.రామన్ 1928 ఫిబ్రవరి 28 న 'రామన్ ఎఫెక్ట్'ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విధ్యార్థులకు వివరించారు.ఆయన చేసిన పరిశోధనకు 1930 వ సంవత్సరంలో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు.అదేవిదంగా తమ పాఠశాలలోని విధ్యార్థులు కూడా అంతటి ప్రతిభాతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 2 టన్నులు కేక్ కట్ చేసిన రొమ్మల రాజేష్ రెడ్డి కనీవినీ ఎరుగని రీతిలో జన్మదిన వేడుక

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28




శనివారం రొమ్మల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా జరిగాయి. జిల్లాలోనే రెండు టన్నుల 2000 కేజీల కేకులు కట్ చేసి రొమ్మల రాజేష్ రెడ్డి రాజసం చూపించారు. ఆయన అభిమానులు ఆయన మీద అభిమానంతో భారీ కేకులు కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేష్ రెడ్డి యువసేన భారీ బైక్ ర్యాలీగా వచ్చి కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ యువత, అభిమానులు నా మీద పెట్టుకున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిత్యం యువతకు నా అభిమానులకు ఏ సమస్య వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు. కేక్ కటింగ్ అనంతరం అభిమానులతో కలిసి అన్నదాన కార్యక్రమాలు చేశారు. రొమ్మల రాజేష్ రెడ్డి అంటే ఒక బ్రాండ్ అనే విధంగా అయన జన్మదిన సంబరాలు అంబరాన్నంటాయి. మునిగ ఈవెంట్ ఆధ్వర్యంలో భారీ డాన్స్ కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. ముఖ్యంగా యువత బ్రాంచ్ కార్యక్రమంలో పాల్గొని ఆనంద ఉత్సవాల మధ్య రాజేష్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలతో మార్మోగిపోయాయి. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు, యువకులు రాజేష్ రెడ్డి యువసేన పాల్గొన్నారు.

# పండగ వాతావరణం లో పెన్షన్లు పంపిణీ

స్వర్ణ సాగరం డక్కిలి (ఫిబ్రవరి 28)



తిరుపతి జిల్లా డక్కిలి మండలం, మిట్ట వడ్డీ పల్లి గ్రామం,రాబోవు మార్చి నెల ఒకటో తారీఖు ఆదివారం కావడంతో పేదలకు అందించే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని మండలం లో కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒకరోజు ముందే నిర్వహించారు. శనివారం మిట్ట వడ్డీ పల్లి లో ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందచేశారు. అవ్వ తాతల ముఖంలో కనిపిస్తున్న సంతోషమే మా ఓటమి ప్రభుత్వానికి అసలైన విజయం అని తమ ప్రభుత్వ కార్యక్రమాన్ని కొనసాగించారు, అడుగు అడుగున ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అందించిన ఆశీస్సులు మరువలేనివని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పెంచలయ్య తెలుగుదేశం పార్టీ సీనియర నాయకులు, బిజెపి డక్కిలి మండల ,జనరల్ సెక్రెటరీ గుండాల దేవర, పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో సైన్స్ తో జీవనం



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మానవ నిత్య జీవితంలో సైన్స్ భాగమని, నిత్యం అన్వేషణలతో కొత్తదనాన్ని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి అన్నారు.శనివారం బి.ఎన్.కండ్రిగ మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజైన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, సుజన ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రూపొందించిన రాకెట్ నమూనా చూపరులను ఆకట్టుకున్నది.అనంతరం ప్రయోగాల ప్రదర్శనతో పాటు వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, దాసు, మాధవీలత, జగన్నాధం, రమేష్ ఆదర్శ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదెండ్ల మురళి, జ్యోతి, హరిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ మేధావి పుట్టినరోజు వేడుకలు



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

భారతీయ భౌతిక శాస్త్రవేత్త సార్ చంద్రశేఖర వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు మన దేశం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య అధ్యక్షతన సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులచే భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం సంబంధిత వివిధ ప్రయోగాల ప్రదర్శన చేశారు. పాఠశాల విద్యార్థులు అధిక ఉత్సాహంతో సుమారు 70 ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు.తల్లిదండ్రులు కూడా ఈ వైజ్ఞానిక ప్రదర్శనను గొప్ప ఉత్సాహంతో తిలకించారు. మొదటి, ద్వితీయ, మూడోవ బహుమతులు ప్రధానం చేపట్టారు. మిగిలిన అందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు..సైన్స్ డే సందర్భంగా పాఠశాలను సందర్శించిన వారు ఈ ప్రయోగాలు విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా తయారయ్యేలా దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జహంగీర్, జయశ్రీ, శివప్రసాద్, సురేంద్ర, మార్టిన్, జయకృష్ణ, షణ్ముగం, రఘువీర్, ద్రాక్షాయిని, వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# SV ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఘనంగా జాతీయ సైన్స్ డే దినోత్సవ వేడుకలు





స్వర్ణ సాగరం డక్కిలి (ఫిబ్రవరి 28)

తిరుపతి జిల్లా డక్కిలి మండలం హెడక్వాటర్ ూఎ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం పాఠశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి, సీ.వీ.రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ కృత్యాలను తరగతులు వారిగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు మాట్లాడుతూ, సీ.వీ.రామన్ 1928 ఫిబ్రవరి 28 న 'రామన్ ఎఫెక్ట్'ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విధ్యార్థులకు వివరించారు.ఆయన చేసిన పరిశోధనకు 1930 వ సంవత్సరంలో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు.అదేవిదంగా తమ పాఠశాలలోని విధ్యార్థులు కూడా అంతటి ప్రతిభాతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లిపాడు డైట్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం




ఇందుకూరుపేటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

మండలం లోని పల్లిపాడు ప్రభుత్వ డైట్ నందు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి రామన్ తన రామన్ ఎఫెక్ట్ ను ప్రపంచానికి తెలియజేసిన రోజును పురస్కరించుకుని జాతీయ వైజ్ఞానిక దినోత్సవం విజయవంతంగా జరినట్లు డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి.అక్కిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ముందుగా సి.వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలతో నివాళులు అర్పించారు .అనంతరం ప్రార్థన,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం డైట్ ప్రధానాచార్యులు మాట్లాడుతూ విద్యార్థుల లో దాగివున్న వైజ్ఞానిక నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం అన్ని విద్యాసంస్థలలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తారని, అలాగే డైట్ లో కూడా ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయులు వివిధ సైన్స్ విభాగాలకు సంబంధించిన ప్రయోగాలు, ప్రాజెక్టులు, వర్కింగ్ నమూనాలు ప్రదర్శించారు.అలాగే సైన్స్ పాటలు పాడటం, సైన్స్ పాటలకు నృత్యాలు, శాస్త్రవేత్తల గురించి ఉపన్యాసాలు నిర్వహించగా, అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిల్చిన వారికి మరియు ప్రత్యేక, ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ సీనియర్ అధ్యాపకులు వి.రాధారాణి, పరిసరాల విజ్ఞాన సీనియర్ అధ్యాపకులు కె.విజయచంద్ర, సైన్స్ ఉపన్యాసకులు యు.యస్.రఘుకుమార్, యమ్.పద్మజ, ఇ.వి.యస్ ఉపన్యాసకులు కె.వి రామయ్య,బి.సంపూర్ణ, న్యాయ నిర్ణేతలుగా సీనియర్ సోషల్ అధ్యాపకులు యల్.న టరా జమూర్తి, ఇంగ్లీష్ ఉపన్యాసకులు యస్కే.ముతహర్ సుల్తానా, కార్యాలయ సూపర్నెంట్ యమ్.మేరీ ప్రసూన,కార్యాలయ సిబ్బంది,ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు



స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 28

డోర్నకల్ నిర్మల హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు మరియు హాల్ టికెట్ కవర్లను అదే పాఠశాలలో 1974,75 సంవత్సరంలో 5వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పుష్ప, పూర్వ విద్యార్థులు గండి రామ్మోహన్, మాద ఏకాంబరం, కాల నిర్మల్ జైన్, ఏపూరి రమణయ్య, ఆర్ వర ప్రసాద్, ఏఆర్ ఎడ్విన్ తదితరులు ఉన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

## నిత్య అవసర సరుకులు అందించిన టీడీపీ నేత సాని వెంకటరమణయ్య



మనుబోలు, స్వర్ణ సాగరం :

గిరిజనుడి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో శనివారం కాలి బూడిదయిన సంఘటన మండల పరిధిలోని బద్వేల్ క్రాస్ రోడ్ లోని సంగమేశ్వర గిరిజన కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే యాకసిరి రత్నం ఇంట్లో నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించి పొగ కమ్ముకోవటంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.. ఇంటిలోని కట్టు బట్టలు నిత్యావసర సరుకులు 10 వేల రూపాయల నగదు పూర్తిగా కాలిపోయి బూడిదైనాయి.30 వేల రూపాయలు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. సమాచారం తెలుసుకున్న మనుబోలు గ్రామ టీడీపీ నేత సాని వెంకటరమణయ్య సోమిరెడ్డి ఆదేశాల మేరకు బాధ్యత కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమం శివుడు రాజా గౌడ్, జితేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో ఎన్డీయే సర్కార్

## పింఛన్ల పెంపుతో 62.76 లక్షల మందికి భరోసా,

## డా. యం. ఉమేష్ రావు వ్యాఖ్యలు,



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి,

పాలకులు ప్రజలను ఇబ్బంది పెట్టేవారు కాదని, అండగా నిలిచే వారేనని రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిరూపిస్తోందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు అన్నారు.శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18వ వార్డు పరిధిలో శనివారం ఉదయం ఆరు గంటలకే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. సెలవుదినం ఉండటంతో ఒకరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ చేపట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని పెంచి తూచా తప్పకుండా లబ్ధిదారులకు అందిస్తున్నారని చెప్పారు. ప్రతినెల మొదటి తేదీన పింఛన్లు అందించడం ప్రభుత్వ సంకల్పబలం అని పేర్కొన్నారు.ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక భద్రతా పింఛన్లను పెంచి, రాష్ట్రవ్యాప్తంగా 62,76,325 మంది లబ్ధిదారులకు నెలకు సుమారు రూ.3,000 కోట్ల మేర పంపిణీ చేస్తున్నదని వెల్లడించారు. ఇది పేదలకు అందిస్తున్న గొప్ప ఆర్థిక భరోసా అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, సీనియర్ టీడీపీ నాయకులు లక్కమనేని మధుబాబు, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, గాజుల భగత్ పాల్గొన్నారు.

# డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనికి



స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 28

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న విద్యా బోధనలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, నూతన టెక్నాలజీ ఆధునిక పరిజ్ఞానంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతులు ప్రత్యేక తరగతుల ద్వారా పదవ తరగతి ఇతర తరగతుల విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,పిల్లల హాజరు శాతం పెంచాలని, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం పాటలు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు, డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్ , న్యూట్రిషన్, సానిటేషన్ లపై అవగాహన కల్పిం చాలని అన్నారు, క్రమం తప్పకుండా వారి మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండా లని ఉపాధ్యాయులకు సూచించారు,ఈ తనికి లో ఆయన వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# అఖిల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

మనుబోలు, స్వర్ణ సాగరం :



మండలం పరిధిలోని కొమ్మలపూడి గ్రామంలో జగన్ వీరాభిమాని పైనం అఖిల్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జగన్ అంటే అఖిల్ కు ఎంతో ప్రేమ అన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లోను అఖిల్ ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. వైసీపీ అన్న జగనన్న ప్రేమను చూపే అభిమాని లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపూడి గ్రామ సర్పంచ్ బందెల వేణు వైసీపీ నాయకులు గుర్రం ప్రభాకర్ చందలూరు శ్రీనివాసులు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హర గోపాల్ రెడ్డి దాసరి భాస్కర్ గౌడ్ ముంగర రవీంద్రరెడ్డి ఎంపీపీ వజ్రమ్మ యూత్ నాయకులు బొమ్మిరెడ్డి పార్దేశ్వర రెడ్డి తులసీరామ్ యాదవ్ కనిమల మల్లికార్జున గుండాల వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మారేంరెడ్డి సుబ్బారెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన సర్వపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

స్వర్ణసాగరం వాకాడు



మండల పరిధిలోని ముట్టెంబాక గ్రామంలో మారంరెడ్డి శ్రీహరి రెడ్డి తండ్రి మారంరెడ్డి సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యం మృతి చెందారు విషయం తెలుసుకున్న సర్వేపల్లి శాసన సభ్యులు తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరంకుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్ని నింపారు ఈ సందర్భంగా అయన వెంట మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, తుపిలి సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పరందామి రెడ్డి, లోక కళ్యాణ్ రెడ్డి, రాజయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వర్కింగ్ మోడల్ రోబో తయారు చేసిన విద్యార్థి

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

శాంతినగర్ నందుగల శ్రీ శేషాచల ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారు తయారుచేసిన విజ్ఞాన నమూనాలను సందర్శకుల ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. జాతీయ విజ్ఞాన దినోత్సవమును భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928 న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఈ రోజును (ఫిబ్రవరి 28) నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారు. అదేవిధంగా ఈ విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వచ్చిన




తల్లిదండ్రులకు వారు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్లను చక్కగా వివరించారు. ఈ సైన్స్ ఎగ్జిబిట్లలో ఓ విద్యార్థి తయారుచేసిన వర్కింగ్ మోడల్ రోబో అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉదయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, మరియు రోబోటిక్స్ రంగాలలో రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారని, విద్యార్థులు తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను చూపించారని, తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జామ మొక్కలు పంపిణి.

ముఖ్య అతిథులు చైర్మెన్ మల్లి. డిప్యూటీ ఎంపీడీవో.

మనుబోలు, స్వర్ణ సాగరం

తిరుపతి జిల్లా దొర వారి సత్రం మండలం నేలపట్టు పంచాయతీ లో ఉన్నటువంటి గిరిజన కాలనీలో ప్రతి కుటుంబానికి ఇంటికి రెండు జామ మొక్కలు శనివారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిట్టమూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో గుంటూరు వెంకట్రావు అండ్ పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు చైర్మన్ డాక్టర్ పోతు గుంట మల్లికార్జునరావు అండ్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పరమ శివయ్య జిల్లా జైలు డిపార్ట్మెంట్ లో ఎంఎన్ఓ గా వర్క్ డి ఏసుదాసు పాల్గొన్నారు. సందర్భంగా డాక్టర్ పోతు గుంట మల్లికార్జునరావు మాట్లాడుతూ గిరిజన కాలనీ పెద్దలు,పిల్లలందరికీ మా సంస్థ ద్వారా ప్రేమాభివందనములు .ఉమ్మడి నెల్లూరు జిల్లా తిరుపతి జిల్లా లకు సంబంధించి 20 మండలాల్లో నిరుపేదలైనటువంటి గిరిజన కుటుంబాలు గిరిజన కుటుంబాలకు ప్రతి ఇంటికి రెండు నాటు జామ మొక్కలను మీ యొక్క ఇంటి పెరటిలో పెంచుకోవాలనేదే నా యొక్క విన్నపం ధనవంతులు కోటేశ్వరులు అన్ని పండ్ల లో మొదటి రకం యాపిల్ పండును రెండో రకం దానిమ్మ పండును ఎంచుకుంటారు కానీ నేను మాత్రం పేద ప్రజలు కొన్ని తినగలిగే పండు జాంప ండు ఎనిమిది రకాల వ్యాధుల కు ఎంతో ఉపాయకారిగా ఉ ంటుందని నా యొక్క భావన అందుకే నేను జామ్ పండుకు మొదట ప్రధమస్థానం.జామ ఆకులు వలన పండ్లు పుచ్చి ఉన్నచో ఆకులను బాగా నమిలి రసమును పనుల్లోకి నింపినచో పొంటి నొప్పి తగ్గును ఆకులను మరిగించుకుని డికాషన్ టైపులో తాగినచో మలబద్ధకము బరువు తగ్గును జామ చెట్టు యొక్క బెరడు కూడా వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది జాంపండు వల్ల సి విటమిన్ కలిగి ఉంటుంది. జాంపండు మానవుని యొక్క శరీరానికి ఎంతో మేలు చేస్తుంది 100 గ్రాముల యొక్క జాంపండు 50 క్యాలరీల శక్తిని ఇస్తుంది ఏ పండు కే లేని క్యాలరీస్ ల యొక్క శక్తి ఒక్క జామ పండు కి మాత్రమేఉంటుంది అన్నారు.




# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనస్థలాన్ని ఆక్రమణకు గురికాకుండాకాపాడండి సారూ

రామ కుప్పం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో భూ కబ్జాదారుల ఆగడాలు రానురానుఎక్కువైపోతున్నాయి, దళితుల స్మశానాలు,హాస్టల్లోస్థలాలు, చివరికి, దేశానికి దశ దిశ నిర్దేశాన్ని చూపిన మహానుభావుడుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన స్థలాన్ని కూడా వదలని కబ్జాదారులు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలంలో శనివారం కొంతమంది భూ కబ్జాదారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జాచేయడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బహుజనసేన నాయకులు వెంటనే కుప్పం నియోజకవర్గ ఆర్డిఓ విజయలక్ష్మి మేడంన్ని కలసి సంబంధిత విషయంపై వివరించడం జరిగింది ఆ స్థలానికి సంబంధించినటువంటి పత్రాలు కూడా సమర్పించడం అయినది బందార్లపల్లి



పంచాయతీ లెక్క దాఖలా 577 సర్వేనెంబర్ సోషల్ వెల్ఫేర్ కి సంబంధించిన స్థలాన్ని గత 2024 సంవత్సరం నందు అప్పటి మండల తాసిల్దార్ విఆర్ఓ సర్వేర్ల ఆధ్వర్యంలో సర్వే చేయించి కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జెసిబి ద్వారా కంచి కూడా వేయడం జరిగింది అనంతరం భవనం కొరకు అప్పటి ప్రభుత్వం ఎంపీ నిధులతో 25 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది అప్పటి ఇంజనీర్ భవనానికి డబ్బులు సరిపోదని మరల నిధులు కావాలంటూ ఎస్టిమేషన్ గవర్నమెంట్ కు పంపడం జరిగింది ఇంత ప్రాసెస్ జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం మారిపోవడంతో పనులు ప్రారంభించలేకపోయారు ఇప్పటి కూటమి ప్రభుత్వమైన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు పట్టుపత్రులు ఎమ్మెల్సీ శ్రీ కంచర్ల శ్రీకాంత్ వార్లు దయతలచి భవనానికి నిధులు మంజూరుచేసి భవనం పూర్తి చేయించే దిశగాతీసుకువెళ్లాలని తమవారిని ఎస్సీ ఎస్టీ గిరిజన బహుజనులసంఘాల కల నెరవేరుస్తారని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము సామాజిక ఉద్యమ వందనాలతో రామకుప్పంమండల దళిత గిరిజన సంఘాల నాయకులు

# ధర్జీ దారుడకు అరుదైన గౌరవం

## టైలర్స్ డే సందర్భంగా సన్మానం



స్వర్ణసాగరం వాకాడు

మండల కేంద్రంలో బజారువీధిలో ప్రపంచ టైలర్స్ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాళా వల్లి ప్రసాద్ సీనియర్ టైలర్ సూపర్ స్టార్ భాషనీ శాలువ పూలలతో సత్కరించారు ఈ సందర్భంగా వల్లి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ దర్జీల దినోత్సవం సందర్భంగా కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు సుపరిచితుడైన సీనియర్ టైలర్ 'సూపర్ స్టార్' భాషను శాలువా,పూలమాలతో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని సూపర్ స్టార్ కృష్ణ అభిమానిగా పేరు పొందిన భాష, 60 ఏళ్లు దాటినా మండలంలో టాప్ టైలర్గా అద్భుతమైన గుర్తింపు సాధించారని కష్టమర్ల అభిమానంతో వృత్తిని దైవంగా భావిస్తూ అందంగా,సకాలంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొదారని అన్నారు. అనంతరం సూపర్ స్టార్ భాష మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా టైలర్ గా పనిచేస్తున్నానని నాకు ఇలాంటి సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కాలేషా, మస్తాన్, సంగీతం భాస్కర్, బాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కారు... ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు మృతి - మరో వ్యక్తి కి తీవ్ర గాయాలు

కార్వేటినగరం : శ్రీరంగరాజపురం స్వర్ణ సాగరం :ఫిబ్రవరి 28 :



కారు – ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చిత్తూరు –పుత్తూరు జాతీయ రహదారి, కార్వేటినగరం మండలం, అన్నూరు గ్రామం వద్ద శనివారం చోటు చేసుకుంది. ఎస్సై తేజస్విని కథనం మేరకు కార్వేటినగరం మండలం , అన్నూరు వద్ద ఏపీ 03 బి జెడ్ 7969 కారు ను పల్లి పట్టు గ్రామానికి చెందిన వెంకటేష్ అను అతను నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని టిఎన్ 20 డిఎక్స్ 4730 ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. కార్వేటినగరం మండలం, కృష్ణ సముద్రం గ్రామానికి చెందిన ఏలుమలై ( 50) అక్కడికక్కడే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ 40కి తీవ్ర గాయాలయింది. పోలీస్ శాఖ మృతుని, గాయపడిన వారిని పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

# టైలర్స్ డే... కరుణాకర్ నాయుడుని సత్కరించిన..పైనేని మురళి



శ్రీరంగరాజపురం స్వర్ణ సాగరం: (ఫిబ్రవరి 28)

మనిషి మునుగడకు కావాల్సింది కూడు,గూడు, గుడ్డ ఈ మూడిట్లో మూడవదాన్ని అందంగా మలచి ధరించుకొనే అక్కను టైలర్స్ కల్పించారు. సమాజంలో గౌరవం లభించేలా మన ఆకృతిని, రాజసం గా తయారు చేసే గొప్ప వ్యక్తి టైలర్. కావున టైలర్స్ డే దినోత్సవ సందర్భంగా మా వ్యక్తిగత టైలర్ కరుణాకర్ నాయుడు ఘనంగా శనివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైనేని మురళితో పాటు టిడిపి నగర అధ్యక్షుడు నరేష్ చౌదరి, చాణుక్య, తులసి యాదవ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వామివారి నిత్య అన్నదానం కి బియ్యం ముడి సరుకులు విరాళం



కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

కాణిపాకం స్వామివారి నిత్య అన్నదానం కి బియ్యం ముడి సరుకులు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానమునకు నిత్య అన్నదానానికి మరియు శ్రీ స్వామివారి నైవేద్యమునకు సుమారు 102 బస్తాలు బియ్యం, వివిధ రకాల ముడి సరుకులు, మహారాష్ట్ర, ఇండోర్, చెందిన స్వామివారి భక్తురలు శీతాల్ , పడితరం స్టోర్కు సమర్పించడం జరిగింది, సుమారు వీటి విలువ 2,00,000 రూపాయలు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , సూపర్డెంట్ కోదండపాణి, సీఈఓ నాగేశ్వరరావు, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే మురళీమోహన్




కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 28

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖ, రెవిన్యూ శాఖ, జిల్లా కలెక్టర్ కి దేవస్థానం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు .కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం మీటింగ్ హాలు నందు శనివారం పాలకమండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షత వహించిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మొదటి అంశం ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ నందు కాణిపాకం పట్నం దగ్గర 6 వరుసల రహదారి నందు 18 ఎకరాల 60 సెంటుల భూమిని దేవస్థానమునకు కేటాయించినందుకు క్యాబినెట్ నందు ఆమోదించినంకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , దేవాదాయ శాఖ మంత్రివర్యులు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, మరియు శాసనసభ్యులు వారికి, ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు, దేవస్థానం తరుపున తెలుపడం జరిగింది, తరువాత గోశాల నిర్వహణకు నూతనంగా భూమి కొనుగోలు ఆమోదం, 2026 –2027 బడ్జెట్ ఖర్చులు, వ్యయం, మిగులు తదితర వాటిపై చర్చించడం జరిగింది, తరువాత రాబోయే ఎండాకాలంకి భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ వారికి సూచించారు, ఇంకా వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరేష్, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సతీష్, చంద్రకళ, అనసూయ, వసంత, పద్మలత, కృష్ణవేణి, డీఈఓ సాగర్ బాబు, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ నేత కుటుంబానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి పరామర్శ

మనుబోలు, స్వర్ణసాగరం,

మండలం పరిధిలోని వీరంపల్లిలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాని శ్రీనివాసులు రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి.

నాయుడుపేట మండల సిఐటియు అధ్యక్షులు మహేష్ బాబు.




స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఫిబ్రవరి 28.

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని వెంటనే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని నాయుడుపేట మండల సి.ఐ.టి.యు అధ్యక్షులు మహేష్ బాబు అన్నారు.శనివారం సిఐటియు ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలవలు అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు.దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో దోమలు విస్తృతంగా వ్యాపించి పట్టణ ప్రజలను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడలో కోతులు విజృంభించి ప్రజలపై దాడి చేస్తున్నాయని తెలిపారు.సిఐటియు నాయకులు షేక్ అబ్దుల్లా,శివకవి ముకుంద మాట్లాడుతూ కోట్లాది రూపాయల వార్షిక ఆదాయం కలిగిన నాయుడుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి మాత్రం ఎక్కడ కనిపించడం లేదన్నారు.డ్రైనేజీ కాలువలను మరమ్మతుల చేయకపోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి,దోమల నివారణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి,సతీష్,జి శ్రీనివాసులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన 5వ వార్డ్ కౌన్సిలర్ హేమలత బాబు నాయక్



డోర్నకల్ ఫిబ్రవరి 28:

మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఐదవ వార్డ్ కౌన్సిలర్ బాదావత్ హేమలత బాబు నాయక్ వాగ్దానాన్ని నెరవేర్చి ప్రశంసలు పొందారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ వార్డ్ లోని సోమ్లా తండాలో ప్రజల నీటి సౌకర్యార్థం బోర్ వేయిస్తానని వాగ్దానం చేసిన బాదావత్ హేమలత బాబు నాయక్, ఇచ్చిన మాట నిలబెట్టుకొని వార్డ్ ప్రజల చేత మన్ననలు పొందారు. వార్డు కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే నీటి ఎద్దడి లేకుండా బోర్ వేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం తమ సొంత ఖర్చులతో శనివారం బోరును వేయించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో తండాలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్,నాయకులు నల్ల బ్రోలు శ్రీనివాస్, రమేష్, బానోత్ లక్ష్మి,రాము,హరి, బాలు, సాయి, శివ, విగ్నేష్ తదితరులు ఉన్నారు

# ఎన్టీఆర్ భరోసా అవ్వ తాతలకు పెన్షన్ భరోసా.

తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఫిబ్రవరి 28.



కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లో భాగంగా ఒక్కరోజు ముందుగానే శనివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ల ను పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ ఆదేశాల మేరకు మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలు మేరకు నాయుడుపేట టిడిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ సారధ్యంలో 2వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య చేతుల మీదుగా అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేశారు..

# నిత్య జీవితంలో సైన్స్ - దేశాభివృద్ధికి తోడ్పాటు

ఎం ఈ ఓ ఆందనం



స్వర్ణసాగరం వాకాడు

మండల కేంద్రంలోని సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ యం సుమంత్ అధ్యర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.ఈ.వో ఆనందం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎం.ఈ.వో ఆనందం మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని డాక్టర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన రోజు ను ఇలా జరుపుకుంటామని పిల్లలను చిన్న వయసు నుంచే సైన్స్ పై అవగాహనా కలిగించి మరో రామన్, ఏ.పీ.జే అబ్దుల్ కలాంలా ఎదగాలని కోరుకుంతున్నట్లు తెలిపారు అనంతరం సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ యం. సుమంత్ మాట్లాడుతూ, సెయింట్ పాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించబడిందని, 2010 నుంచి ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ఈ కార్యక్రమం లో చిన్న పిల్లలలో ఎంతో ఉత్సాహం, స్కిల్స్ను అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశమని, ఈ సంవత్సరం పిల్లలు అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సహా కొత్తగా, ఆకర్షణీయంగా, ఊహకు మించిన ఆవిష్కరణలు ప్రదర్శించారని, వారిలో సైన్స్ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో గొప్ప సైంటిస్టులుగా రూపొందాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయనిరణీతలుగా ఎస్.ఏ. ఎల్. సి. ఫ్. స్కూల్ టీచర్స్, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు, వాకాడు మండల టీచర్స్, జలాది కిషోర్ పాల్గొన్నారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక






# టాలీవుడ్‌కి డ్రై మంత్‌గా ఫిబ్రవరి.. 10 రిలీజ్‌లు, క్లీన్ హిట్ ఒక్కటీ లేదు!


సంక్రాంతి సీజన్‌లో కళకళలాడిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఫిబ్రవరి నెల మాత్రం తీవ్ర నిరాశ మిగిల్చింది. మొత్తం పది సినిమాలు థియేటర్లలోకి వచ్చినప్పటికీ, కమర్షియల్‌గా భారీ లాభాలు తెచ్చిపెట్టిన క్లీన్ హిట్ ఒక్కటి కూడా లేకపోవడం ట్రేడ్ వర్గాలను కలవరపెడుతోంది. ఈ నెలలో రిలీజైన సినిమాల్లో సంతోష్ శోభన్ నటించిన కపుల్ ఫ్రెండ్లీ మాత్రమే ఓ మోస్తరు ఫలితాన్ని సాధించింది. సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ స్థాయిలో భారీ కలెక్షన్స్ రాలేదు. అయినా పెట్టుబడికి తగ్గ రికవరీ సాధించడంతో కమర్షియల్‌గా "సేఫ్ జోన్"లో నిలిచిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే భారీ అంచనాలతో వచ్చిన గుణశేఖర్ తెరకెక్కించిన యూరోఫియా, అలాగే విశ్వక్ సేన్ ఫంకీ చిత్రాలు ప్రేక్షకులను మెప్పించలేక బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. కంటెంట్ పరంగా బలహీనతలు ఈ సినిమాలకు పెద్ద మైనస్ అయ్యాయి. ఇక వరుస సినిమాలతో బిజీగా ఉన్న సుహాస్‌కి హే బల్వంత్ నిరాశే మిగిల్చింది. యావరేజ్ టాక్ కూడా రాకపోవడంతో ఈ సినిమా కూడా ఫెయిల్యూర్ జాబితాలో చేరింది. సరైన కమర్షియల్ సక్సెస్ ఇంకా సుహాస్‌కు అందని ద్రాక్ష పండుగానే మిగిలిపోయిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక మిగతా కొన్ని సినిమాలు ప్రేక్షకులకు రిజిస్టర్ కూడా కాలేదు.. శివ కందుకూరి 'నవాబ్ కేఫ్', సాయి సింహాద్రి 'సన్ ఆఫ్', అలాగే 'సీతా పయనం', 'విత్ లవ్', 'శ్రీ చిదంబరం గారు' లాంటి సినిమాలు కనీస బజ్ లేకుండా రిలీజ్ అయ్యి, అంతే సైలెంట్‌గా మొదటి వీకెండ్‌కే థియేటర్ల నుంచి సైలెంట్‌గా తప్పుకున్నాయి. నెలాఖరులో ఫిబ్రవరి 27న రిలీజైన శ్రీ విష్ణు విన్యాసం పైనే ఇప్పుడు ఇండస్ట్రీ ఆశలు పెట్టుకుంది. శ్రీవిష్ణు మార్క్ కామెడీ వర్కౌట్ అవుతుందని భావించినప్పటికీ, ఫస్ట్ డే మిక్స్డ్ టాక్ వచ్చింది. మొదటి రోజు కలెక్షన్స్ ఓ మోస్తరుగా ఉన్నా, అసలు ఫలితం మాత్రం వీకెండ్ వసూళ్లపైనే ఆధారపడి ఉంది. అయితే ఏపీ, తెలంగాణ ప్రేక్షకుల పల్స్ పూర్తిగా మారిపోయిందని ఈ నెల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. సంక్రాంతి లాంటి పెద్ద సీజన్ తర్వాత వచ్చిన రెగ్యులర్ సినిమాల కోసం థియేటర్లకు రావడంలో ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. "ఓటీటీలో చూసుకుందాం" అన్న మైండ్‌సెట్ బలపడుతోంది. థియేటర్లలో కలెక్షన్స్ తగ్గిపోవడంతో నైజాం, ఆంధ్రా ప్రాంతాల్లో ఎగ్జిబిటర్లు కూడా నష్టాలు చవిచూశారు. అందుకే వాలెంటైన్స్ వీక్‌లో రామ్ చరణ్ నటించిన ఆరెంజ్, అలాగే ఏ మాయ చేశావే వంటి రీ-రిలీజ్ చిత్రాలపై ఆధారపడాల్సి వచ్చింది. మొత్తానికి, పది సినిమాలు రిలీజ్ అయినా టాలీవుడ్‌కు ఫిబ్రవరి పూర్తిగా డ్రై మంత్‌గా మిగిలిపోయింది. ఇప్పుడు ట్రేడ్ వర్గాల చూపు 'విష్ణు విన్యాసం' వీకెండ్ పెర్ఫార్మెన్స్‌పై, అలాగే వేసవి సెలవులను టార్గెట్ చేస్తూ మార్చి-ఏప్రిల్‌లో రాబోయే భారీ లైనప్‌పైనే ఉంది. సమ్మర్ సీజన్ టాలీవుడ్‌కు

# శ్రీనిధి శెట్టి బ్యూటిఫుల్ ఫొటోస్

భారతదేశానికి చెందిన సినిమా నటి. ఆమె మొదట మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టి 2015లో మిస్ కర్ణాటక, మిస్ బ్యూటీఫుల్ స్మైల్, 2016లో మిస్ సుప్రనేషనల్ ఇండియా టైటిల్స్‌ను గెలుచుకొని ...అందం, అభినయం ఉన్నా అదృష్టం కలిసి రాని హీరోయిన్లలో కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి ఒకరు. నాని తో కలిసి హిట్ 3, సిద్ధూ జొన్నలగడ్డ తో తెలుసు కదా వంటి లు చేసినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు రావడం లేదు.కేజీఎఫ్, కేజీఎఫ్ 2 లతో పాన్ ఇండియా ఫేమస్ అయిపోయింది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి. ఇందులో ఆమె అందం, అభినయానికి కుర్రకారు ఫిదా అయిపోయారు.అయితే వీటి తర్వాత శ్రీనిధి నటించిన కోబ్రా పెద్దగా ఆడలేదు. విక్రమ్ హీరోగా తెరకెక్కిన ఈ జస్ట్ యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టుకుంది.అయితే న్యాచురల్ స్టార్ నానితో కలిసి శ్రీనిధి శెట్టి నటించిన హిట్ 3 బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది.దీని తర్వాత స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి తెలుసు కదా అనే లో హీరోయిన్ గా నటించింది శ్రీనిధి శెట్టి.అయితే ఈ కేవలం యావరేజ్ గా మాత్రమే ఆడింది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న ఆదర్శ కుటుంబం అనే లో హీరోయిన్ గా నటిస్తోంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ ను తెరకెక్కిస్తున్నాడు.సోషల్ మీడియాలో యాక్టివ్ ఉండే శ్రీనిధి శెట్టి లేటెస్ట్ గా కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇందులో చీర కట్టుతో మేకప్ లేకుండా సింపుల్ లుక్‌తో కట్టి పడేసిందీ అందాల తార.



# పవర్‌ఫుల్ పాత్రలో వివేక్ ఒబెరాయ్



ప్రభాస్, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రతో వివేక్ ఒబెరాయ్ కనిపించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు.ఈ నేపథ్యంలో విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌లో ఒబెరాయ్ కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో, ఇంటెన్స్‌గా కనిపిస్తూ హై-స్టేక్స్ యూనివర్స్‌లో తన పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉండబోతుందో చూపించారు. విభిన్న పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన రాకతో కథలో కొత్త డైనమిక్ చేరింది.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో ఐశ్వర్య దేశాయ్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఆమె పాత్ర కథలో చాలా కీలకంగా ఉండనుంది. 'యానిమల్' సంచలన విజయం తర్వాత నిర్మాత భూషణ్ కుమార్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మరోసారి బోల్డ్ క్రియేటివ్ విజన్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.ప్రభాస్‌కు జోడిగా తృప్తి డిమ్రి కనిపించనున్నారు. భారీ స్థాయిలో, అద్భుతమైన ఎమోషన్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ఇంటెన్స్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. 8 భాషల్లో విడుదల కానున్న ఈ పాన్-వరల్డ్ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. గుల్షన్ కుమార్ సమర్పణలో, టి-సిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# సందీప్‌తో మిరాయ్ బ్యూటీ!

'అశోకవనంలో అర్జున కల్యాణం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రితికా నాయక్.. హాయ్ నాన్న మూవీలో క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకుంది.ఇక ఆ తర్వాత మిరాయ్‌తో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది. అందం, అభినయంతో కుర్రాళ్లను సైతం ఆకట్టుకుని బిగ్ సక్సెస్ అందుకుంది. ప్రజెంట్ ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకుంటుంది. ప్రస్తుతం డ్యూయెట్, కొరియన్ కనకరాజు మూవీస్‌లో నటిస్తున్నారు. ఇప్పుడు మరో ఆఫర్ అందుకుంది రితికా. టాలీవుడ్, కోలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. ఈ ఏడాది పొలిటికల్ యాక్షన్ డ్రామా 'పవర్ పేట'తో రాబోతున్నాడు. ఈ మూవీలో సందీప్ సరసన 'మిరాయ్' బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు టాక్. దీనికి రౌడీ ఫెలో, చల్ మోహన్‌రంగ్ మూవీస్ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా... 70 ఎంఎం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రావాల్సి ఉంది.





# ఈ విజయం గర్వంగా ఉంది

యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన 'మర్దానీ 3' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. మర్దానీ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన ఈ మూడో పార్ట్ భారీ కలెక్షన్లను నమోదు చేసింది.మర్దానీ 3 ఇప్పటికే మర్దానీ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇది ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 50 కోట్లు, ప్రపంచవ్యాప్తంగా 75 కోట్లు క్రాస్ చేసి ఓ మైలు రాయిగా రాణి ముఖర్జీ కెరీర్‌లో నిలిచిపోయింది. ఈ మేరకు రాణి ముఖర్జీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ .. "మర్దానీ 3'ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు థాంక్స్. నేను వారికి ఎప్పుడూ కృతజ్ఞురాలిని. 'ఆల్ఫా మేల్' పాత్రలతో తీసిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న ఈ సమయంలో 'మర్దానీ 3' ఇలాంటి విజయాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఇలాంటి సమయంలో ఈ విజయం ఇంకా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలకు ఆదరణ ఉందనే శక్తివంతమైన విషయాన్ని రుజువు చేస్తుంది. చిత్ర పరిశ్రమ ఈ విషయాన్ని గమనించిందని, అందుకే ఇలాంటి మరిన్ని ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు వస్తాయని నేను ఆశిస్తున్నాను' అన్నారు.